ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, జనవరి 27, 2026 | సంపుటి - 22 | సంచిక 125 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే

• అక్రిడిటేషన్ సవరణ జీవో నెంబర్ 103 జారీ

### టీయూడబ్ల్యూజె హర్షం

2



ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది.



# జగిత్యాలలో మరో వీరప్పన్




## ఓ స్మగ్లర్ గుప్పిట్లో వందల కోట్ల ప్రజల సొమ్ము

• మిల్లు ముసుగులో కొండంత లూటీ • సివిల్ సప్లై వేదికగా వ్యూహాత్మక దందా
• ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,మంత్రులతో ఫొటోలు..
• అడ్డొచ్చిన అధికారులకు బెదిరింపులు
• వెయ్యి క్వింటాళ్లతో పట్టుబడ్డా నాటకీయ చర్యలు
• అన్నీ తెలిసి అంటగాగుతున్న పెద్ద సార్లు..!

**హైదరాబాద్ బ్యూరో,జనవరి 26(నినాదం):**

*కర్ణాటక వీరప్పన్ కేవలం అడవిని మాత్రమే ముడితే... ఈ వీరప్పన్ ఏకంగా ప్రభుత్వ ఖజానానే మాయంచేస్తున్నాడు.అలా సంపాదించిన సొమ్ముతో వందల మంది ప్రయివేటుసైన్యాన్ని తయారుచేసి ఓ మాఫియాకు పురుడుపోసాడు.ఇందులో భాగంగా ఓ మిల్లును బూచీగా చూపుతూ వందల కోట్ల పేదలబియ్యాన్ని స్మగ్లిం గ్ చేస్తున్నాడు.*

సివిల్ సప్లై నుండి కోట్లాది రూపాయల ప్యాడీ కేటాయించుకుని ప్రభుత్వానికి బియ్యం ఎగ్గొడుతున్నాడు. అనుమానం రాకుండా కూరలో కొత్తిమీరలా ఒకటో రెండో ఎస్కేఇలు పెడుతూ ప్రతీ సీజన్ కు మళ్లీ ధాన్యాన్ని కేటాయించుకుంటున్నాడు. ఇలా కేవలం పదేళ్లలో వేల కోట్లకు పడగలెత్తాడు. ఈ అసాంఘిక తతంగంపై, జిల్లాలో పై విధంగా పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రజాపాలనలో అధికారుల అండతో సర్కారు సంపదనే కాజేస్తున్న తెలంగాణ వీరప్పన్ పై నినాదం స్పెషల్ ఫోకస్..

### ధరపెంచి సామంతుల దందా మూయించి..

నిజానికి పథకం దొడ్డు రకంనుండి సన్నబియ్యంగా మారటంతో దశాబ్దాలుగా దీనిపై ఆధారపడ్డ పై తరహా అక్రమార్కులకు పెద్ద మొత్తంలో ఆదాయం తగ్గిపోయింది. క్వింటాలుకు రూ 400 మిగిలే లాభం కేవలం రూ 2 వందలకు పడిపోయింది. దీంతోకొద్ది నెలలుగా ఆయా ప్రాంతాల్లో ఎవరి సామర్థ్యం మేరకు వారు దందా సాగించారు.కాగా ప్రస్తుతం కొంటున్న జిల్లాలోనిమల్యాల, గుంజపడుగు,వెల్గటూరుతో పాటు సదరు ఈ అనకొండ ఓ టెక్నిక్ ప్లేచేసి తన సమీప జిల్లాల వ్యాపారులకూ చెక్ పెట్టాడు. రూ 2 పెంచుతా అంతా నాకే తేండని దొంగలకు ద్వారం తెరిచాడు. దీంతో సమీప జిల్లాలైన పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల జిల్లా హాజీపూర్, చెన్నూరు, శ్రీరాంపూర్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన, మొదలగు ప్రాంతాల పిడీఎస్ బియ్యం అంతా ప్రస్తుతం జగిత్యాలకే దారి మళ్లింది. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా పెద్ద ఎత్తున వాటాలు పొంది సంబంధిత అధికారులంతా పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

### ఏ ఏ శాఖలో ఎవరెవరు ?

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంస్కరించిన ప్రతిష్టాత్మక పథకాన్ని నీరుగారుస్తున్నదెవరు? ఈ అక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ శాఖల పెద్ద సార్లు ఎవరు? సదరు అనకొండకు వీరు అందిస్తున్న అండ దండలు,పొందుతున్న తాయిలాలు, ఈ స్మగ్గింగ్ కట్టడికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు తదితర మరిన్ని వివరాలు నినాదం తర్వాతి కథనాలలో..




### మిల్లు మంత్రం, దబాయింపు తంత్రం..

సన్నబియ్యం స్కీములోనూ అక్రమాలెలా అంటారా ? పదండి శాస్త్రీయంగా సమీక్షిద్దాం.. సహజంగా లబ్దిదారుల నుండి వీధుల్లో తిరిగి సేకరించే దొంగలకు రూ 18 నుండి 19 కి బియ్యం లభిస్తాయి. వారు అడ్డమీద రూ 22 కు వేస్తరు.వారికి వ్యాపారులు రూ 24 చెల్లిస్తరు. వీరు బ్లాక్ మార్కెట్లో రూ 26 నుండి 28 కి అమ్ముతరు. కాగా ఇటీవల మరో రెండు రూపాయల ధరపెంచి మిడిల్ దొంగల వ్యవస్థ మొత్తాన్నీ సదరు అనకొండ తనవైపు తిప్పకున్నాడు. కేవలం రూ 24 మాత్రమే లభించేవారికి సొంతంగా మిల్లే తన దికావటంతో రూ 26 చెల్లిస్తున్నాడు.ఆపై రూ 30 ధరతో డీఫాల్టు మిల్లర్లకు పెడుతున్నాడు. పై విధంగా వెసులుబాటు కల్పించటంతో ఉత్తర తెలంగాణ ప్రాంత సరుకంతా ప్రస్తుతం జగిత్యాలకే దిగుమతి అవుతోంది.ఇది తెలిసి కాస్త నిజాయితీగల కింది స్థాయి అధికార సిబ్బంధి ఎవరైనా అడ్డుకుంటే ఆయా సందర్భాల్లో ఎమ్మెల్యే,మంత్రి,ఎమ్మెల్సీ మొదలగు ప్రముఖులతో దిగిన ఫోటోలను ప్రచారం చేసుకుంటూ అదిరించి బెదిరించటమే తంత్రంగా అలవాటుపడ్డాడు.ఈ విధంగా ప్రతినెలా మూడో తేదీనుండి చివరివారం వరకు నిత్యం 6 నుండి 7 లారీల పిడిఎస్ బియ్యం యధేచ్ఛగా వచ్చి డీఫాల్టు మిల్లర్ల పాపాలను కడిగేస్తున్నాయి.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు

• గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డ మంత్రి
• ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా
• రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
• అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు
• రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 26(నినాదం)**

రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

2 వివరాలు



**ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు : మంత్రి పొంగులేటి**

## బంగ్లాదేశ్‌లో ఆందోళనలు

ఇండియాకు తిరిగి వచ్చిన ఎన్టీపిసి ఇంజనీర్లు

6
2 వివరాలు

### భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్

*ఢాకా : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్`బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి.*

### ఎన్నికల పక్రియలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

**ఎన్నికల హామీలు అమలుకు నిలదీస్తున్న మహిళలు**

**ఐద్వా సమావేశంలో ప్రొఫెసర్ శాంతాసిన్హా**

6 వివరాలు

### అమెరికాలో కుప్పకూలిన ప్రైవేట్ జెట్

**వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**

**వాషింగ్టన్ :**

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 8 మందితో వెళుతున్న ప్రైవేటు జెట్ ఈశాన్య రాష్ట్రమైన మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కుప్పకూలిపోయింది.

6 వివరాలు

### భక్తులు మెచ్చిన ఇప్పపువ్వు లడ్డు

**మేడారం జాతరలో భక్తులకు అందుబాటులో..**

**మార్కెట్ లో మంచి డిమాండ్**

**లడ్డు విక్రయ స్టాల్స్ ప్రారంభం**

**గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా**





## అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

• జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము • ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
• ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
• ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

2

• ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు • ముర్ము, మోడీల సందేశం
• ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా • ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ • పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని
• భారత్‌కు శుభాకాంక్షలు చెప్తూ చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

**న్యూఢిల్లీ,జనవరి26(నినాదం):**

దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలిక పాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది.

## 'తెలంగాణ రైజింగ్'తో పెరిగిన ఇమేజ్

**మూడు ఎకనామిక్ జోన్లుగా రాష్ట్ర విభజన**

• సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
• మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
• 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
• ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
• గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ

2



**హైదరాబాద్,జనవరి26(నినాదం):**

భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్టాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

• 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు
• సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది • ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు • సామాజిక పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ
• రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి • అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్





5 వివరాలు

### అమరావతిలో వేడుకలు అభినందనీయం

• రాజ్యాంగస్ఫూర్తితో ఏపిలో అభివృద్ధి
• డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

## బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు

2

**నేడు మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం**



**హైదరాబాద్, (నినాదం):**

సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆరఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని

## డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే

హైదరాబాద్, నినాదం:

డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరి గానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయి లో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింపచేయాలని కోరారు. కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండిచెయ్యి గతంలో రాష్ట్ర స్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్ గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు.

## బంగ్లాదేశ్‌లో ఆందోళనలు

**న్యూఢిల్లీ, జనవరి26(నినాదం):**

బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుసగా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. అనేక చోట్ల హిందువులపై దాడులు చేస్తూ చంపేస్తున్నారు. వారి ఆస్తుల్ని ధ్వంసం చేస్తున్నారు. దీంతో అక్కడి హిందువులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో పని చేస్తున్న భారతీయులు చాలా మంది ఇండియాకు తిరిగొచ్చేస్తున్నారు. □ప్రైవేటు రంగంలోనే కాకుండా.. భారత రాయబార కార్యాలయంతోపాటు వివిధ రంగాల్లో పని చేస్తున్న కేంద్ర సంస్థల ఉద్యోగులు కూడా బంగ్లాను వీడుతున్నారు. తాజాగా 9 మంది ఎన్టీపీసీ ఇంజినీర్లు బంగ్లాదేశ్‌ను వదిలి ఇండియా వచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర విద్యుత్ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీకి చెందిన ఉద్యోగులు కొందరు బంగ్లాదేశ్‌లో డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. ఇండియా`బంగ్లా మధ్య ఉన్న మైత్రి ప్రకారం బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్‌షిప్ పవర్ కంపెనీ నిర్వహిస్తున్న రాంపాల్ థర్మల్ పవర్ ఎ□`లాంట్‌లో పని చేస్తున్నారు. అయితే, అక్కడ నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో తొమ్మిది మంది భారతీయ ఉద్యోగులు ఆ దేశాన్ని వీడి, శనివారం ఇండియా వచ్చినట్లు తెలుస్తోంది. దీనికి వారు అక్కడి అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని సమాచారం. అలాగే నోటీసులు కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. అక్కడి ఉద్యోగులను తనిఖీ చేయగా.. వారు విధులకు రాలేదని తెలియడంతో విచారించారు. వారు ఇండియా వెళ్లిపోయారని తెలిసింది. భోమ్రా మార్గం ద్వారా వారు ఇండియా వచ్చినట్లు గుర్తించారు. బంగ్లాలో ఉన్న భారత ఉద్యోగులకు ఇండియన్ ఎంబసీ ఇప్పటికే ఒక సూచన చేసింది. కుటుంబంతో కలిసి అక్కడ ఉండటం క్షేమం కాదని, కుటుంబాల్ని ఇండియాకు పంపించాలని సూచించింది. దీంతో రాయబార కార్యాలయంతోపాటు పలువురు ఉద్యోగులు తమ ఫ్యామిలీ మెంబర్స్‌ను ఇండియాకు పంపించారు.

## బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు

భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

**అదేబాటలో కాంగ్రెస్ పాలకులు**

**బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్**

హైదరాబాద్ :

రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేడ్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేడ్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేడ్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేడ్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.



# కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు..

**మొదటిపేజీ తరువాయి**

ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుడిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

**కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం..**

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట**

సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

**మహబూబాబాద్ :**

ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని,రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే రైతులకు సంబంధించి రైతు బీమా, రైతు భరోసా, వివిధ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు,. వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా దాదాపు మూడు కోట్ల వ్యయంతో సోమవారం మరిపెడ డివిజన్ నందు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అందుకు నిదర్శనమని, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల నగదు, రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టి అందించడం జరుగుతుందన్నారు, ఈ నిర్మాణ పథకంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోస్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి ఇల్లు నిర్మాణం కోసం ఇతర అవసరాల వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, తొర్రూరు పట్టణంలో రెండు పడకల గదుల నిర్మాణం పూర్తి చేసుకున్న బ్లాకులను ఆయన సందర్శించారు సాధ్యమైనంత త్వరగా లబ్దిదారులకు అందించాలని అందుకు హౌసింగ్ అధికారులు రెవెన్యూ విభాగం సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, మున్సిపల్ పట్టణ పరిధిలోసుమారు 15 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీలు, విస్తరణ తదితర పనుల ప్రారంభోత్సవం కోసం భూమి పూజ శంకుస్థాపనలు చేయడం జరిగిందని పట్టణాలు,గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అనీల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మేడారం అభివ□ద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్`1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అదదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హ□దయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారత దేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృతరాష్ట్రపాత

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి**

**బిఆరఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు**

**కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు**

హైదరాబాద్ : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆరఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధ□తరాష్ట్రుడికి ఏవి కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆరఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

**ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు**

**ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత**

**గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్**



హైదరాబాద్ :

స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు` మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్య□ పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేడ్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరద□ష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహా రావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుక లు






దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాక□ష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమఐ`17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్`400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్క□తిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.



# రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**డోర్నకల్/మరిపెడ జనవరి 26(నినాదం):** ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో రైతన్నల పాత్ర మరవలేనిదని,గత ప్రభుత్వ అరాచక పాలనను కరడుకట్టిన వీర సైనికుల్లా ఎండగడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రజాప్రభుత్వంలో రావడంలో కీలకపాత్ర పోషించారని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ బంగ్లా పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అధ్యక్షతన నిర్వహించిన రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూసిన ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు సహచర మంత్రులమందరు కూడా రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సంకల్పించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తున్నానమని, అందులో భాగమే రైతన్నలకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు 50% సబ్సిడీతో ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు.మొదటి విడతగా మహబూబాబాద్ జిల్లాకు సుమారు రూ 3 కోట్ల 16 లక్షలు సబ్సిడీ కింద ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.రాబోయే రోజుల్లో ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్లతో సబ్సిడీ ఇవ్వడానికి ఈ ప్రజా ప్రభుత్వం ఏమాత్రం వెనక అడుగువేయదన్నారు. ఈ ప్రభుత్వానికి ఎవరిపైనా వ్యక్తిగత భేషజాలు లేవని,కక్ష సాధింపు లేదన్నారు. ఉన్నదల్లా ఒక్కటే పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందాలి.రాష్ట్ర సుభిక్షంగా,ప్రజలు చల్లగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,సన్న బియ్యం,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నాం మని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని,అర్హులైన పేదలందరికీ తప్పకుండా ఇళ్ల మంజూరు చేస్తామన్నారు.ఇళ్ల స్థలాలు లేని పట్టణ పేదలకు ఎక్కడైతే ఇల్లు కట్టడానికి యోగ్యమైన ప్రభుత్వ భూమి ఉందో తప్పకుండా నిరుపేదలను గుర్తించి వారికి అందించాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి నాయక్,అభినవ్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,అఫ్జల్, ఎమ్మార్వో కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ విజయ్ చంద్ర, అగ్రికల్చర్ ఏవో వీరాసింగ్,ఆర్ ఐ శరత్ చంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ. ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, జనవరి 26 (నినాదం):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను "వందేమాతరం 150 ఏళ్లు" అనే ఇతివృత్తంతో ఘనంగా నిర్వహించారు. ఎస్.బి.ఐ. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్ కార్యాలయ ప్రాంగణంలోని నార్తర్న్ లాన్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉత్కృష్టత అనేది ఒక అలవాటుగా మారాలి" అన్న ప్రధానమంత్రి పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, సిబ్బంది ప్రతిరోజూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఎస్.బి.ఐ.ను ప్రపంచ స్థాయి "బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్"గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి జిల్లాలో బ్యాంక్ మార్కెట్ వాటాను ఒక శాతం పెంచాలన్న చైర్మన్ వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించేందుకు ఈ సాంస్కృతిక మార్పు అవసరమని రాధాకృష్ణన్ తెలిపారు. మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని, ఏసీలు, ఏ.టి.ఎం.లు, పాస్‌బుక్ ప్రింటర్లు వంటి యంత్రాలు చెడిపోవడం వల్ల సిబ్బంది పనితీరుపై ప్రభావం పడుతుందని ఆయన హెచ్చరించారు. ఏ.టి.ఎం.ల పనితీరు 95 నుంచి 98 శాతం వరకు ఉండాలని లక్ష్యంగా విధించారు. సర్కిల్ పరిధిలో ఉన్న 1,200 బ్రాంచీలకు తోడుగా 6,000కు పైగా ఏ.టి.ఎం.లు మరియు సి.ఎస్.పి.లు ఉన్నాయని, కస్టమర్లు యోనో, ఇంటర్నెట్ బ్యాంకింగ్, కాంటాక్ట్ సెంటర్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించేలా ప్రోత్సహించాలని సూచించారు. వృత్తిపరమైన నైతికత మరియు క్రమశిక్షణ గురించి మాట్లాడుతూ, సహోద్యోగులతో మర్యాద పూర్వకంగా మెలగాలని, మోసాలకు తావు లేకుండా "చూడగానే స్పందించండి" (సీ సంథింగ్, సే సంథింగ్) అనే విధానాన్ని అవలంబించాలని రాధాకృష్ణన్ కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సిబ్బంది ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యా, క్రీడా రంగాల్లో రాణించిన సిబ్బంది పిల్లలను మరియు ఉత్తమ సేవలు అందించిన బ్యాంక్ ఆర్మ్డ్ గార్డులను ఈ సందర్భంగా సన్మానించారు.

# 'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో గణతంత్ర దినోత్సవ వేడుకలు





## శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో వేడుకలు

**హైదరాబాద్, జనవరి 26 (నినాదం):** దేశభక్తికి ప్రతీకగా శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన 50కి పైగా బస్సులలో హైదరాబాద్ నలుమూలల నుంచి తరలివచ్చిన 2026 మంది ఎన్‌సీసీ బాలికలు పాల్గొని, ఏకకాలంలో 2026 జాతీయ పతాకాలను ఆవిష్కరించి రికార్డు సృష్టించారు. వీరితో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ మరియు చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరోజు హైదరాబాద్ హైటెక్స్ వేదికగా గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత విశేషంగా జరిగాయి. ప్రాంగణమంతా త్రివర్ణమయమై, జాతీయ భావం ఉప్పొంగేలా ఈ గణతంత్ర దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం పొందింది. నారీశక్తి నేపథ్యంగా, దేశభక్తికి ప్రతీకగా శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన 50కి పైగా బస్సులలో హైదరాబాద్ నలుమూలల నుంచి 2026 మంది ఎన్‌సీసీ బాలికలు పాల్గొని, ఏకకాలంలో 2026 జాతీయ పతాకాలను ఎగురవేసి రికార్డు సృష్టించారు. ఇదే విధంగా మల్లారెడ్డి కళాశాలల నుంచి సైతం 2000 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా వీరితో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ మరియు చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా వందన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు కే. వివేకానంద బాబు మాట్లాడుతూ. ఈ విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఇదే తొలిసారి అని తెలిపారు. 2026వ సంవత్సరంలో 2026 జాతీయ పతాకాలను, 2026 మంది ఎన్‌సీసీ బాలికలతో పాటు దాదాపు 4500 మంది పాల్గొని ఏకకాలంలో ఆవిష్కరించడం ఒక రికార్డుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సీసీ బాలికలకు, కళాశాలల విద్యార్థినులకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్‌లో..

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**హైదరాబాద్, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ కార్యాలయ ప్రాంగణంలో జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఏజెంట్లను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, గణతంత్ర రాజ్యంగా భారత్ సాధించిన ప్రగతిని గుర్తుచేశారు. దేశాభివృద్ధిలో ఐక్యత, వేగవంతమైన పురోగతి కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ఎల్ఐసీలో వస్తున్న సాంకేతిక మార్పులు పాలసీదారులకు మెరుగైన సేవలు అందించడంలో తోడ్పడుతున్నాయని, తక్కువ సమయంలోనే కస్టమర్లకు సేవలు అందుతున్నాయని పునీత్ కుమార్ పేర్కొన్నారు. సాంకేతికత పెరిగినప్పటికీ మానవీయ సంబంధాల ప్రాముఖ్యతను మర్చిపోకూడదని ఆయన సూచించారు. దేశ బలోపేతానికి ప్రతి ఒక్కరూ నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ఎల్ఐసీ నిరంతరం కొత్త ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తులను ప్రవేశపెడుతోందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మై ఎల్ఐసీ, మై కంట్రీ, మై ఎర్త్ అనే మూడు అంశాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని కోరారు. మేక్ ఇన్ ఇండియా కాన్సెప్ట్‌ను ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆఫీస్ ముంబై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆడిట్) పి.పి. కేల్కర్, ఎం. రవి కుమార్, ఎస్. సర్వణ రమేష్, జి.ఎస్. శాస్త్రి, ఏ.ఏ.ఎం. హిలాలీ మరియు జోనల్, హైదరాబాద్ డివిజనల్ కార్యాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంజీవని ట్రస్ట్ సేవలు అభినందనీయం

## సమాజానికి సేవ చేయాలనే లక్ష్యం ఉండాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

## మా దగ్గర బిల్లులు ఉండావు.. ప్రేమ మాత్రమే ఉంటుంది

## ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్




**సిద్దిపేట, జనవరి 26(నినాదం):** చిన్నారుల ప్రాణాలకు సత్యసాయి సంజీవని భరోసా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. సోమవారం కొండపాక సత్య సాయి సంజీవని చైల్డ్ హార్ట్ కేర్ రీసెర్చ్ సెంటర్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ పొందిన చిన్నారులకు గిఫ్ట్ ఆఫ్ లైఫ్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ఆసుపత్రిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని, గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారులతో ముచ్చటించారు. ఆసుపత్రి ఆవరణలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసినా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసినా సమావేశంలో రఘునందన్ రావు మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యం ఉండాలని పేర్కొన్నాడు. కొండపాకలో ఏర్పడిన సంజీవని ఆసుపత్రిలో గుండెకు చిత్రం పడిన ఎంతోమంది చిన్నారులకు ఆపరేషన్లు చేస్తూ వారిలో వెలుగులు నింపుతున్న సత్యసాయి సంజీవని ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. వారి సేవలను కొనియాడారు. సత్యసాయి సంస్థ వారు ఒక విజన్ తో ఏదైనా ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తే సంవత్సర కాలంలో పూర్తిచేసి ప్రజలకు సేవలు అందించేలా పనిచేస్తారని కొనియాడారు. సత్యసాయి బాలికల పాఠశాలలో ఎంతో మంది అనాథలు, పేదవారు ఉచితంగా విద్యనిభ్యసిస్తూ మళ్ళీ అదే పాఠశాలలో ఆసుపత్రుల్లో ఉచిత సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా సంస్థలను సైతం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రోత్సహిస్తున్నాడని అన్నారు. అవసరమైన వారికి ఆపన్న హస్తం అందించేలా నిలబడే తత్వం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. అదేవిధంగా ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందితే ఏది అవసరం ఉండదని ఆ దిశగా ప్రతి రాజకీయ నాయకుడు పార్టీలు మార్పు చెందాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నాడు. మానవసేవే మాధవసేవ లాగా భావించి ప్రతి ఒక్కరు మంచి చేయాలని ఆలోచన సేవా దృక్పథం పెంపొందించుకోవాలన్నారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యం ఉండాలని పేర్కొన్నాడు. అలాగే ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దూర ప్రాంతాల నుంచి పేద పిల్లలు, మా సత్యసాయి దేవాలయంకు వస్తున్నవారికి అభినందనలు. మా సత్యసాయి ట్రస్ట్ దేశ సేవకే ప్రాతినిధ్యం ఇస్తామని తెలిపారు. మా దగ్గర బిల్లులు ఉండావు.. ప్రేమ మాత్రమే ఉంటుందని చెప్పారు. 18 రాష్ట్రాలలో 18 ఇలాంటి కేర్ సెంటర్ ట్రస్టులు ఉన్న సిద్దిపేట కేర్ సెంటర్ చాల తృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, చింత సంతోష్ కొండపాక సర్పంచ్,బాసంగారి వెంకట్,తొడుపునూరి వెంకటేషం, తదితరులు పాల్గొన్నారు.


**IKF Home Finance**

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఈక్వినాక్స్ బై ఫోనిక్స్ - టవర్ 3,10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ - 500081.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)**లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/ న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైన్(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://ikfhomefinance.com & https://bankauctions.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేది & సమయం |
| 1. | రుణ ఖాతా నం.(లు) : LNMNC03723-240010792 1. శ్రీ మొహ్మద్ నజీర్మోద్దీన్, తండ్రి శ్రీ మొహ్మద్ యూసఫుద్దీన్ 2. శ్రీమతి నయీస్ సుల్తానా, భర్త శ్రీ మొహ్మద్ నజీర్మోద్దీన్, క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇ.నెం. 19-2-233/1/ఎ, అశోక్ నగర్, మస్జీద్ దగ్గర, గోదావరిఖని, తెలంగాణ - 505209. | 23.01.2026 నాటికి బకాయి మొత్తం రూ. 11,44,585.60/- (రూపాయలు పదకొండు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల ఎనభై ఐదు మరియు పైసలు అరవై మాత్రమే) | తెలంగాణ, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, భీమునిపట్నం హిల్ ఏరియా, మేడిపల్లి పిఎం గ్రామం వద్ద 4-2in 0009 గల భూమి మరియు భవనం యావదాస్తి. భూమి కొలతలు 148.88 చ.గ.ల విస్తీర్ణం మరియు ఎసిసి హౌస్ ప్లింత్ ఏరియా 708 చ.అ.లు **సరిహద్దులు : తూర్పు:** ఇతరుల భూమి, **పడమర:** సుద్దాల గోపాల్ ఇల్లు, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** కొత్తగా నిర్మించబడిన ఇతరుల ఇల్లు. | భౌతిక | రూ. 11,98,260/- (రూపాయలు పదకొండు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల అరవై మాత్రమే) / రూ.1,19,826/- (రూపాయలు ఒక లక్షా పంతొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై ఆరు మాత్రమే) | 04.03.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నం.(లు) : LNSDD04323-240009930 1. శ్రీ నెర్లవార్ నాగరాజ్ గౌడ్, తండ్రి నెర్లవార్ విట్టల్ గౌడ్, 2. శ్రీమతి నెర్లవార్ చంద్రకళ భర్త నెర్లవార్ విట్టల్ గౌడ్, క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా : ప్లాట్ నెం. 100, ఇంద్రమ్మ కాలనీ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, సిద్దిపేట, మెదక్, తెలంగాణ - 502103. మరియు : క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా : ఇ.నెం. 8-65/1, పుల్లూర్ మండలం, సిద్దిపేట, మెదక్, తెలంగాణ - 502107. | 23.01.2026 నాటికి బకాయి మొత్తం రూ. 13,46,187/- (రూపాయలు పదమూడు లక్షల నలభై ఆరు వేల నూట ఎనభై ఏడు మాత్రమే) | సిద్దిపేట జిల్లా, సిద్దిపేట రూరల్ మండలం, పుల్లూర్ (జి.పి) గ్రామం వద్ద 229.00 చ.గ.ల విస్తీర్ణములో 568.75 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఏసిసి కలిగి ఇ.నెం. 8-65/1తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** శ్రీమతి ఒగ్గు కవిత గృహము, **తూర్పు:** శ్రీ గందేసిరి అంజయ్య గృహము, **పడమర:** శ్రీ గందేసిరి భాగయ్య గృహము. | భౌతిక | రూ. 13,06,970/- (రూపాయలు పదమూడు లక్షల ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై మాత్రమే) / రూ.1,30,697/- (రూపాయలు ఒక లక్షా ముప్పై వేల ఆరు వందల తొంభై ఏడు మాత్రమే) | 04.03.2026న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| | తనిఖీ తేది & సమయం : 03.03.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | |
| | పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 02.03.2026న సా.05.00 గం॥ల లోగా. | | | | | |

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధికారులు శ్రీ మల్యాల రవికిరణ్, మొబైల్ నం. **7794858855**, మరియు ఇమెయిల్ ఐడి: **ravikiranadv@ikfhomefinance.com** / శ్రీ బాలాజీ ఠాకూర్, మొబైల్ నం.**9959909650** పై ప్రధాన కార్యాలయం వద్ద సంప్రదించవలెను. **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 24.01.2026
ప్రదేశం: పెద్దపల్లి/ సిద్దిపేట, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున


# జవహర్‌నగర్ వీధుల్లో పరిణవించిన వీధి బాల్యం

## అర్ధాకలితో వీధి పాలవుతున్న బాల్యం

## ఆకలి బాధలతో

## గరీబోళ్ల బిక్షాటన పాట్లు

## భాషిపాక మహేందర్ ఆవేదన






**జవహర్‌నగర్, జనవరి 26 (నినాదం):** దేశ 79 ఏళ్ళ స్వాతంత్ర్యభారతదేశంలో,77 ఏళ్ల గణతంత్ర భారతదేశంలో కూడా పేదవాడి ఆకలి తీరకపోతే, అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తున్న భారత్ ఎవరి అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, ప్రపంచ గురుత్వం అంటూ వేదికలపై గొంతెత్తి గర్జించే పాలకులకు జవహర్ నగర్?లో కనిపించిన ఈ దృశ్యం చెంపపెట్టు మాత్రమే కాదు, ప్రజల సహనానికి వేసిన నిప్పు పరీక్ష...రోడ్డుపై వెళ్తున్న తల్లి ఒడిలో పాలుతాగే చిన్న బేబీ... బుడ్డోడి శరీరంపై జాతీయ పతాకం రంగుల అంగీతో ఒంటిపై సగం బట్టలతో బుడ్డోడు ...పక్కనే ఆకలితో అలమటిస్తూ, ఆకలి మర్చి తన తమ్ముడితో సంతోషంగా బుడ్డోడితో ఆడుకుంటున్న చిన్నారి...ఈ దృశ్యం చూసిన ప్రతి భారతీయుడి గుండె పగలాల్సిందే. దేశభక్తి ప్రసంగాల్లో కాదు, ఈ పిల్లల ఎండిపోయిన కళ్లలో ఉంది. భారతదేశ గణతంత్ర దినోత్సవం వేల గరీబోళ్ళు ఆకలితో ఉన్న పిల్లల శరీరంపై ఉన్నప్పుడే దేశానికి అవమానం ఎలా ఉంటుందో ఈ దృశ్యం చెబుతోంది...రైతు పంట పండిస్తే గిట్టుబాటు ధర లేదు...జవాను ప్రాణం ఇస్తే గౌరవం మాటలకే పరిమితం...యువత డిగ్రీలు చేతిలో పెట్టుకుని నిరుద్యోగ గణాంకాలుగా మారుతోంది.

సామాన్యుడు బుక్కెడు బువ్వ కోసం చెత్త కుప్పల్లో వెతుక్కోవాల్సిన పరిస్థితి...ఇదేనా మనం గర్వంగా చెప్పుకునే భారతదేశ అభివృద్ధి ? ధనవంతులు కార్పొరేట్ లాభాల్లో మునిగిపోతుంటే, పేదవాడు మాత్రం తినే హక్కు కోసం పోరాడాల్సి వస్తోంది. అభివృద్ధి ఫలాలు కొద్ది మందికే చేరితే, మిగిలిన కోట్ల మందికి మిగిలేది ఆకలేనా ? ఈ వ్యవస్థ ఎవరి పక్షాన పనిచేస్తోంది ? ఈ పాలన ఎవరి మేలు కోరుతోంది ? ఈ హృదయవిదారక దృశ్యాన్ని చూసి కంటతడి పెట్టిన జవహర్ నగర్ నివాసి భాషిపాక మహేందర్ ఈ చిత్రాన్ని బయటకు తీసుకువచ్చారు. ఇది కేవలం ఒక ఫోటో కాదు, పాలక వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం. పేదరికాన్ని నిర్మూలించామని ప్రకటనలు చేసే ప్రభుత్వాలకు, సంక్షేమ పథకాలపై గణాంకాలు చూపించే అధికారులకు ఆయన నేరుగా ప్రశ్నిస్తున్నారు. రేషన్ కార్డులు ఎవరి చేతుల్లో ఉన్నాయి.ఇళ్ల పథకాలు ఎవరి కోసం ఆరోగ్య, పోషకాహార పథకాలు నిజంగా ఆకలితో ఉన్న పిల్లల వరకు చేరుతున్నాయా ? లేదా అవి ఫైళ్లలో, ఫ్లెక్సీల్లో, ఎన్నికల మేనిఫెస్టోలలోనే మిగిలిపోతున్నాయా? గణతంత్ర దినోత్సవం అంటే జెండాలు ఎగరవేసే ఉత్సవమా ?లేదా ప్రతి భారతీయుడు ఆకలితో పడుకోకూడదని రాజ్యాంగం ఇచ్చిన హామీని గుర్తు చేసే రోజా ? ఈ చిత్రం ఒక్క జవహర్ నగర్‌ది కాదు. ఇది రైతు కన్నీరు... జవాను త్యాగం... యువత నిరాశ... సామాన్యుడి నిశ్శబ్ద ఆవేదన... ఇకనైనా పాలకులు మారి అర్ధకలితో కలిపి బాల్యాన్ని రూపుమాపి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి గరీబోళ్లను ఆదుకోవాలని బాషిపాక మహేందర్ డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ త్రివేణి పాఠశాల 38వ వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్, జనవరి 26 (నినాదం):** శ్రీ త్రివేణి పాఠశాల 38వ వార్షికోత్సవాన్ని చాంపాపేటలోని మినర్వా గార్డెన్స్‌లో అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, ఆటపాటలతో ఈ వేడుకలు సందడిగా మారాయి. ఈ కార్యక్రమాలకు ప్రముఖులు, విద్యావేత్తలు ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులను అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రధానోత్సవాలు ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే మా ధ్యేయమన్నారు.

# సీటు మీది.... ఫీజు నాది

## బైపిసీ విద్యార్థులు బాగా చదివి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందితే

## మీ ఫీజులు నేను చెల్లిస్తా

## బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందినవారికి సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తా

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, జనవరి 26(నినాదం):** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక బిసి రెసిడెన్షియల్ స్కూల్ లో సోమవారం విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయ్యాక బీసీ రెసిడెన్షియల్ స్కూల్ వచ్చాయన్నారు.కేసీఆర్ సీఎం కాకముందు రాష్ట్రంలో 16మాత్రమే బిసి గురుకులాలు ఉండేవి కేసీఆర్ వచ్చాక వాటిని 350కు పెంచారు.అన్నారు.బాలికలకు 50శాతం బీసీ గురుకులాలు ప్రారంభం చేసింది కేసీఆర్ అన్నారు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు పొందినవారికి సొంతంగా ఐ ప్యాడ్ కొనిస్తా. అన్నారుజహిరాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ చదివిన 11 మంది విద్యార్థులు మెడిసిన్ సీట్లు సాధించారు.బైపిసీ విద్యార్థులు బాగా చదివి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందితే ఫీజులు తన చెల్లిస్తానని హామీ ఇచ్చారు.వచ్చే ఏడాది లో సిద్దిపేట మెడికల్ కాలేజీలో 280 మెడికల్ సీట్లు కు పెంచుతామన్నారు.

# ప్రతి బాధితుడికి కమిషన్ అండగా వుంటుంది

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** ప్రతి ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితుడికి కమిషన్ అండగా వుంటుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హామి ఇచ్చారు.డిబిఎఫ్, ఎన్ ఎపియం అధ్వర్యంలో అదివారం జరిగిన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం అమలుపై నిర్వహించిన ప్రజా బహిరంగ విచారణ నివేదికను సోమవారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ బృందం చైర్మన్‌కు భూంపల్లి అక్బర్‌పేటలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కివెంకటయ్య మాట్లాడుతూ ప్రజా విచారణలో తమ గోడు వెళ్ళబోసిన బాధితులకు న్యాయం జరిగే వరకు కమిషన్ కస్టోడియన్‌గా పని చెస్తుందన్నారు.ఎస్సీ ఎస్టిలకు రక్షణగా వుంటుందని చెప్పారు.ప్రజా బహిరంగ విచారణకు అనివార్య కారణాల వల్ల హజరు కాలేకపాయానని డిబిఎఫ్ రూపొందించిన నివేదిక ను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

## చదువుకున్న పాఠశాలకు

# ఆర్థికసాయం



**కొల్చారం, జనవరి 26 (నినాదం):** మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామంలోని పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గజినీ వెంకట్ గౌడ్ పాఠశాల ఘనతత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఫహేద్ పాష గణతంత్ర వేడుకలలో భాగంగా పాఠశాలలో స్టేజ్ నిర్మాణం కోసం 20,000 చెక్కు ఈయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం కృషి

**10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు**

**సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది**

**ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు**

**సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ**

**రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి**

**అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్**





**అమరావతి, జనవరి 26 (నినాదం):**

స్వర్ణాంధ్ర– 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింద న్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం–నల్లమల్ల సాగర్ ప్రాజెక్టుపై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ



ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇపరేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ – మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, అగ్రి టెక, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు.

అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇపరేడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇపరేడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.







# అమరావతిలో వేడుకలు అభినందనీయం

**రాజ్యాంగస్ఫూర్తితో ఎపిలో అభివృద్ధి**
**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి, జనవరి 26 (నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు మంత్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు అద్భుతంగా జరిగాయి. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు లక్ష్యాలకు అద్దంపట్టింది. నేలపాడు ప్రాంతంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించాయి' అని పేర్కొన్నారు. పవన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి నగరం సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. గణతంత్ర దినోత్సవ వేదిక నుంచి గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశర చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలియజేస్తున్నా. రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని మాటిస్తున్నాము' అని పవన్ అన్నారు.



# అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

**ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్**

**అమరావతి, జనవరి 26 (నినాదం):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు. ఏడాది వేడుకల్లో 22 అలంకృత శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్‌డీఏ తదితర విభాగాల శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు అమరావతి రైతులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని మోదీకి మాజీ మంత్రి ధర్మాన లేఖ

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్**
**కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్న మాజీ మంత్రి**

**అమరావతి, జనవరి 26 (నినాదం):**



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలుపై వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ సహకారంతో తయారు చేసిన ముసాయిదా చట్టాన్ని గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని రద్దు చేశారని లేఖలో పేర్కొన్నారు.

"మీరు తీసుకువచ్చిన గ్రామాల సర్వే, గ్రామ ప్రాంతాల్లో అభివృద్ధి చారిత్రాత్మక నిర్ణయం. 566.23 కోట్ల రూపాయలతో 3.20 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే విజయవంతంగా పూర్తి చేశారు. జాతీయ భూ రికార్డుల ఆధునికీకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేశారు" అని ఆయన అన్నారు. భూ రికార్డులను ఆధునికీకరించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు.

మీరు తెచ్చిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో గత జగన్ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని, 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా ప్రతిపాదించిన ముసాయిదా చట్టాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రులతో మీరు ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ చట్టం అమలును సమీక్షించాలని ధర్మాన ప్రసాదరావు ప్రధాని మోదీని లేఖలో కోరారు.







# అమరావతిలో ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

**అమరావతి, జనవరి 26 (నినాదం):**

అమరావతిలోని నేలపాడు పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జెండా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి

# గుండెపోటుతో కుప్పకూలిన డ్రైవర్

**అమరావతి బస్సు ప్రయాణికులకు తప్పిన ప్రమాదం**

**అమరావతి, జనవరి 26 (నినాదం):**




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఏసీ బస్సు ప్రయాణికులకు పెను ప్రమాదం తృటిలో తప్పింది . హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న అమరావతి ఏసీ బస్సు డ్రైవర్‌నాగరాజుకు గుండెపోటు రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి 19 మందితో బయలు దేరిన బస్సు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వద్ద డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో బస్సును పక్కకు ఆపి సీటులోనే మృతి చెందాడు. ఒల్లపూడికి చెందిన డ్రైవర్ నాగరాజు విజయవాడ డిపోలో పనిచేస్తున్నాడని అధికారులు వివరించారు. ప్రయాణికులను మరో బస్సులో విజయవాడకు తరలించినట్లు తెలిపారు.

# ఉపమాక ఆలయాన్ని సందర్శించిన అనిత

**అన్ని విధాలా అభివృద్ధికి సహకరిస్తామని వెల్లడి**

**అనకాపల్లి, జనవరి 26 (నినాదం):**



జిల్లాలోని ఉపమాక ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.సోమవారం ఉపమాక ఆలయాన్ని సందర్శించిన ఆమె.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో మంత్రికి అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆమెకు ఆశీర్వచనమిచ్చారు. స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. స్వామివారి వార్షిక కల్యాణ నేపథ్యంలో.. ఆలయ వద్ద అధికారులతో హోంమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలిచ్చిన ఆమె.. వారంతా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. ఫిబ్రవరి 27న ఉపమాక వేంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణం జరుగుతుందని తెలిపారు. ఆలయానికి రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. స్వామివారి వార్షిక కల్యాణం కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెపరెకొచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అనిత పేర్కొన్నారు.

# విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'

**హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్**

**వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులతో సందడిగా లోక్ భవన్**

**ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమం**

**కట్టుదిట్టమైన భద్రత నడుమ ఘనంగా ముగిసిన తేనీటి విందు**



**అమరావతి, జనవరి 26 (నినాదం):**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమర యోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా లోక్ భవన్‌ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# బిర్యానీలో నిద్రమాత్రలు కలిపి భర్త హత్య

**భార్య సహా నిందితుల అరెస్టు**

**దుగ్గిరాల, జనవరి 26 (నినాదం):**



ప్రియుడితో కలిసి భర్తను చంపిన ఘటనలో భార్య సహా నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. నిందితులు గోపీ, లక్ష్మీ మాధురి, సురేశ్‌లను అరెస్టు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు. ''గోపీకి, లక్ష్మీ మాధురికి వివాహేతర సంబంధం ఉంది. లక్ష్మీమాధురి భర్త శివ నాగరాజును చంపేందుకు వీరు పథకం పన్నారు. ఆర్ఎంపీ సురేశ్ వద్ద గోపీ నిద్రమాత్రలు తీసుకుని లక్ష్మీమాధురికి ఇచ్చాడు. నిద్రమాత్రలను బిర్యానీలో కలిపి శివనాగరాజుకు పెట్టారు. బిర్యానీ తిన్న అనంతరం నిద్రమత్తులో ఉన్న అతడి గుండెపై అప్పడాల కర్రతో కొట్టి చంపారు. ఈ నెల 18న శివనాగరాజు అనుమానాస్పద మృతిపై కేసు నమోదైంది. అతడి మృతదేహంపై ఎలాంటి గాయాలూ లేవు. ఛాతీ ఎముకలు విరిగినట్లు శవపరీక్షలో తేలింది'' అని ఎస్పీ వెల్లడించారు.

# ఏపీ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**గుంటూరు, జనవరి 26 (నినాదం):**

స్థానిక బ్రోడిపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి పూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బ్యాంకు ఛైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ ఇతివృత్తాన్ని వివరించారు. రాజ్యాంగం కల్పించిన విలువలు, ఐక్యత, మరియు దేశ సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో పౌరుల బాధ్యతను గుర్తుచేసే గొప్ప సందర్భం ఇదని ఆయన పేర్కొన్నారు.విజిలెన్స్ ఇన్‌చార్జ్ హరీష్ బెత మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఇటువంటి జాతీయ పండుగలను కార్యాలయాల్లో నిర్వహించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో హెచ్‌ఆర్ మరియు ఐటీ విభాగాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.



# విచారణలో కాలయాపనలు దేనికోసం ?

సంపాదకీయం

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆరఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్టం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆరఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆరఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కన సాగిస్తున్నారని బిఆరఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషలును శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలా కాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆరఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆరఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఇలా స్వరాష్ట్రంలో సిరులు కురిపించిన సింగరేణి.. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇక నుంచి ఓబీతో పాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీవో పేరిట టెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్ల విచారణలో పారదర్శకత ఉండాలి. ట్యాపింగ్ కావచ్చు. సింగరేణి కావచ్చు నిజాలు చెప్పనప్పుడే ప్రజల్లో నిలబడతారు. లేకుంటే కనుమురుగ అవుతారు. పాలకులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉంది.

# ఎన్నికల ప్రక్రియలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

**ఎన్నికల హామీలు అమలుకు నిలదీస్తున్న మహిళలు**
**ఐద్వా సమావేశంలో ప్రొఫెసర్ శాంతాసిన్హా**

**హైదరాబాద్, నినాదం:**

దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం పెరుగు తున్నదని, పోలింగ్ కేంద్రాల్లో వారి ఓటింగ్ శాతమే అధికంగా ఉంటోందని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, ఐద్వా రిసెప్షన్ కమిటీ చైర్పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేయకుంటే ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నది కూడా మహిళలేనని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి ఇది నిదర్శనమన్నారు. ఐద్వా 14వ అఖిల భారత మహాసభలో ఆమె స్వాగతోపన్యాసం చేశారు. మహిళా చైతన్యం మరింత విస్తరించాల్సి ఉందని, పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, మంత్రాల రాములమ్మ, సుగుణమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళల పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దళిత మహిళలు పురుషులతో కలిసి పోరాడారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు తమ ఇళ్లలోనే హింస, నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ ప్రతిఘటనే మహిళా వర్గపోరాట ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. దేశవ్యాప్తంగా అనేకమంది మహిళలు మిల్లులు, పొలాలు, అసంఘటిత రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, వారికి అండగా ఐద్వా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరులోని మహిళా మిల్లు కార్మికులు పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచారని, కోల్కత్తాలో జ్యూట్ కార్మికులు సామూహిక తొలగింపులను ప్రతిఘటించారని, ముంబైలోని ధన్రాజ్ కాటన్ మిల్లులోని మహిళా కార్మికులు లేఆఫ్ కు వ్యతిరేకంగా పోరాడాలని, లారీఛార్జి నుంచి కూడా ఎదుర్కొన్నారని వివరించారు. పోరాటాలన్నీ మహిళాశక్తికి స్ఫూర్తివంతమైవన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారని. వారే నిర్ణయాత్మక శక్తిగా మారుతున్నారని శాంతా సిన్హా పేర్కొన్నారు. ఈ ప్రమాదాన్ని గమనించే ఇప్పుడు ఎసఐఆర్ పేరుతో మహిళల ఓట్లను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం లింగభేదం లేకుండా చట్టం ముందు అందరూ సమానమేనని, కానీ ఉపాధిలో, సమాన పనికి సమాన వేతనంలో భేదాలున్నాయని తెలిపారు. మహిళలకు ప్రసూతి ఉపశమనం, రాజకీయ ప్రాతినిధ్యం, గౌరవం వంటివి అవిశ్రాంత పోరాట ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. మహిళల పోరాటాల ఫలితంగానే వరకట్నం, గృహహింస, లైంగిక హింసకు వ్యతిరేకంగా చట్టాలు సాధించుకోగలిగామన్నారు. మహిళా సాధికారతలో ప్రధానంగా పనిచేసే హక్కు, విద్యా హక్కు, ఆరోగ్య హక్కు విషయంలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. కులం, లింగం, తరగతి వంటి విభజన ద్వారా అత్యంత అవమానకరమైన, ఆసురక్షిత పనులకు మహిళలను పరిమితం చేస్తున్నారని, దీన్ని వ్యతిరేకించాలని కోరారు. దేశవ్యాప్తంగా అశా వర్కర్లు, అంగన్వాడీలు చేస్తోన్న పోరాటాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో 8వ తరగతి తర్వాత పెద్ద సంఖ్యలో బాలికలు చదువు మానేస్తున్నారని, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు లేకపోవడం, రక్షణలేదని ప్రయాణం వంటి కారణాలు శ్రామిక తరగతి కుటుంబాలకు విద్యను దూరం చేస్తున్నాయని, ఫలితంగా బాల్య వివాహాలు పెరుగుతున్నాయని వివరించారు. దళిత, ఆదివాసీ బాలికలు ఈ ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు ప్రభుత్వాలవేనని స్పష్టం చేశారు. దీనికోసం పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు, పని స్థలం నుంచి వీధి వరకు సమిష్టి పోరాటాలకు 'ఐద్వా' మహాసభ రూపకల్పన చేయాలని అభిలాషించారు. ఐద్వా అఖిల భారత మహాసభలో పలువురు సౌహార్ద సందేశాలు ఇచ్చారు. ఆలిండియా మహిళా సాంస్కృతిక సంఘటన్ అధ్యక్షులు శోభ మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఆడపిల్లను పుట్టనివ్వని దుస్థితిని చూస్తున్నామన్నారు. మహిళల పట్ల సమాజ దృక్పథం ఇంకా పాత కాలపు ఆలోచనలతోనే ఉందన్నారు.. భూస్వామ్య విలువలే అనుసరించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కరువయ్యాయన్నారు. పెట్టుబడిదారీ విధానం వల్ల పేదరికం, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాత కాలపు ఆలోచనలను విడనాడి భూస్వామ్య, పెట్టుబడిదారీ భావజాలాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. సమాజంలోని సమానత్వ భావనకు పెను ముప్పు పొంచి ఉందని ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగమణి అన్నారు. మహిళలు పోరాటాల ద్వారా సాధించుకున్న పురోగతిని, కష్టార్జితాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాలను మారుస్తున్నారని విమర్శించారు. ఆశారాం బాపు, కుల్దీప్ సింగ్ వంటి లైంగిక దాడి నిందితులను విడుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.. రాజకీయాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం అనేది అందని ద్రాక్షలాగే ఉందన్నారు. తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డికి సన్మానం ఐద్వా అఖిల భారత మహాసభ వేదికపై తెలంగాణ బాస్కెట్ బాల్ క్రీడాకారిణి విహారెడ్డిని నాయకులు సన్మానించారు. ఆమె మరింత రాణించాలని ఆకాంక్షించారు.




# భక్తులు మెచ్చిన ఇప్పపువ్వు లడ్డు

**మేడారం జాతరలో భక్తులకు అందుబాటు**
**మార్కెట్ లో మంచి డిమాండ్**
**లడ్డు విక్రయ స్టాల్స్ ప్రారంభం**
**గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా**

ములుగు : ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళా గా పేరు ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ట పొందిన మేడారం మహా జాతరలో మొట్ట మొదటిసారిగా ప్రత్యేకంగా గిరిజన మహిళ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తయారుచేసిన అత్యంత పోషకాలు కలిగిన ఇప్పపువ్వు లడ్డు మేడారం వచ్చే భక్తులకు అందుబాటులో ఉంది. ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా అధిక ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెప్తున్నారు. జీర్ణక్రియ మెరుగుపడడం రోగ నిరోధక శక్తిని పెంచడం గుండె కొలెస్ట్రాల్‌తగ్గించడం అధిక శక్తిని పొందడం బరువు నియంత్రణ తో పాటు డయాబెటిస్ తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్తున్నారు పూర్వకాలంలో ఆదివాసి గిరిజనులు ఇప్పపువ్వును అనేక వ్యాధులకు ముందుగా ఉపయోగించేవారు అని ఇప్పటికీ గుత్తి కోయ గూడాలలో వారి పిల్లలకు ఇప్పపువ్వు కుడుములు లడ్డూలు తినిపియడం ద్వారా పిల్లలు పౌష్టికంగా బలంగా ఉంటారని గిరిజనులు చెప్తున్నారు. గర్భిణీ స్త్రీలు ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కూడా చెప్తున్నారు. ఇందులో ఉండే ఫైబర్ విటమిన్లు ఖనిజాలు పోషకాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో మేలు చేస్తుందని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా జన్మిస్తారని చెప్తున్నారు. గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది దానిలో భాగంగానే ఇప్పపువ్వు లడ్డు తయారీ ద్వారా గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. తెలంగాణ సమగ్ర జీవనోపాధి కార్యక్రమం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా 12 మంది గిరిజన మహిళలతో ప్రత్యేకంగా సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటుచేసి వీరికి రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి గ్రామంలో ఉట్నూర్ ఐటిడిఏ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పపువ్వు లడ్డు తయారీ మరియు క్రయ విక్రయాల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం లో ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. ఈసం మంగవేణి, ఇర్ప మంజుల , ఇర్ప మౌనిక,ఈసం సాంబలక్ష్మి, ఈసం వరలక్ష్మి వీరి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటు చేసి ఎంఎసఎమఈ లో రిజిస్ట్రేషన్ చేసి ప్రత్యేకంగా ఫుడ్ లైసెన్స్ కూడా తీసుకోవడం జరిగింది. కన్నేపల్లి గ్రామం నుంచి చెరుప నాగమణి, గొండి అనురాధ, గొండి మాణిక్యం, గొండి స్వరూప వీరి ఆధ్వర్యంలో సార్ వాళ్ళ అమ్మ ఫుడ్ ప్రొడక్ట్స్ కూడా ఫుడ్ లైసెన్స్ పొందడం జరిగింది. మేడారం మహా జాతర వేదికగా జనవరి 13వ తేదీన ఇప్పపువ్వు లడ్డు స్టాల్స్ లను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారుగా 3 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని నిర్వాహకులు చెప్తున్నారు.ప్రారంభించిన నాటి నుంచి భక్తుల నుంచి ఇప్ప పువ్వు లడ్డుకు మంచి ఆదరణ లభించడంతోపాటు మార్కెట్లో మంచి డిమాండ్ కూడా నెలకొంది. ఈనెల 18వ తేదీన జరిగిన మంత్రుల క్యాబినెట్ సమావేశంలో ఇప్పపువ్వు లడ్డులను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో పాటు అధికారులకు పంపిణీ చేశారు. మేడారం వచ్చే భక్తులకు జాతర పరిసరాలలో పది స్టాల్స్ ఏర్పాటు చేశామని ఒక బాక్స్ లో 250 గ్రాములతో 150 రూపాయలకు అందుబాటులో ఉంటుందని , మాకు సహకరిస్తున్న స్థానిక మంత్రి అనసూయ సీతక్కకి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గారికి, డి ఆర్ డి ఏ అధికారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు. ఇప్పపువ్వు లడ్డు ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని లడ్డు రుచి కూడా అమోఘంగా ఉందని గర్భిణీ స్త్రీలు ఎంతగానో ఉపయోగిస్తున్నారని కొనుగోలుదారులు చెప్తున్నారు.




# అమెరికాలో కుప్పకూలిన ప్రైవేట్ జెట్

**వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**

వాషింగ్టన్ : అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 8 మందితో వెళుతున్న ప్రైవేటు జెట్ ఈశాన్య రాష్ట్రమైన మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కుప్పకూలిపోయింది. ప్రమాదం జరగగానే మంటలు ఎగిసిపడటంతో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఆదివారం సాయంత్రం 7 గంటల 45 నిముషాలకు మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అవుతుండగా బాంబార్డియర్ ఛాలెంజర్ 600 విమానం కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 8 మంది ఉన్నారు. ప్రమాదం జరగగానే ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని, ప్రయాణికుల జాడ గురించి ఇంకా తెలియలేదని అధికారులు తెలిపారు. విమానం హోస్టన్ కు చెందిన ఒక కంపెనీపై రిజిస్టర్ అయినట్లుగా సమాచారం. ప్రస్తుతం ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విమానాశ్రయంలో శిథిలాల నుంచి పొగలు పైకి లేస్తున్నాయి.

# భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

**బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్**

ఢాకా : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్`బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ`ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ`ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

# భరాత్‌కు ప్రపంచ దేశాల శుభాకాక్షంలు

**ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభకాంక్షలు**
**ముర్ము, మోడీల సందేశం**

**న్యూఢిల్లీ,జనవరి26(నినాదం):**

భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. వి అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు.

### ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు.

### చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా,స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సందేశమిచ్చారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సందేశం వెలువరించారు. భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్`ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు.

# అభివృద్ధి పథకాలలో అధికారుల కృషి అభినందనీయం

## మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ మను చౌదరి

## కలెక్టరేట్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 26 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉంతదని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్ పేట్ లోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. మల్కాజిగిరి డిసిపి సిహెచ్. శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



పాల్గొన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టర్ తెలియజేసారు. జిల్లాను అన్నిరంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి లో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన వేడుకలను పురస్కంచుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు,




కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేసారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఎఓ సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా ప్రెస్క్లబ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాప్రా, జనవరి 26 (నినాదం) :** కాప్రా ప్రెస్ క్లబ్ వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుషాయిగూడ ఏసీపీ వై.వెంకటరెడ్డి, ఇన్స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్సై సాయి తదితరులు పాల్గొని జెండవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షులు అదిమూలం శ్రీనివాస్, గోపాల్ గౌడ్, వట్టిపల్లి సురేష్, నటరాజ్ , సీనియర్ జర్నలిస్టులు, సలహాదారులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి, కేసరి సహదేవ చారి, కేసి మోహన్, ఎం.చంద్రమౌళి,శనిగరం అశోక్, కే.సత్యనాయన, గడ్డమీదీ బాలరాజు,కీర శ్రీనివాస్, జర్నలిస్టులు దామెరపల్లి నర్సింహ రెడ్డి,లక్కిడి బాల్ రెడ్డి, శ్రీనివాస్, బసంత్ రెడ్డి, దాచారం రమేష్, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అల్వాల్, జనవరి 26 (నినాదం):** సూర్యనగర్ వెల్ఫేర్ సొసైటీ ఫేస్ వన్ 1కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాలనీలో త్రివర్ణ పథకా ఆవిష్కరణ జరిగింది, కాలనీ వాసులందూరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు, కాలనీ అభివృద్ధికి సంక్షేమ తొడపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పి విజయకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాయల నరేందర్, రాఘవులు, అంజయ్య ప్రవీణ, అశోక్, దీపిక,, శోభ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



**కాప్రా, జనవరి 26 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్, హెచ్ఎంటి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ గద్ద క్రాంతి కిషోర్ ఆధ్వర్యం లో మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ గుంటక కృష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతలకంటి రాజు,ప్రెసిడెంట్ బండారం శ్రీకాంత్ గౌడ్, జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్ ,ఆలయ కమిటీ చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొల్లం నరేష్,జనరల్ సెక్రటరీ చిలుక నరేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షాహిద్,ఆలయ కమిటీ సభ్యులు,కృష్ణ యాదవ్ బలరాజ్,రాకేష్,బండారి రఘు,వెంకట్ రెడ్డి,అశోక్, రావి యాదవ్, గుంటక శేఖర్ రెడ్డి, శంకర్ గౌడ్, నారాయణ రెడ్డి రాజశేఖర్, అబ్రహం, చందు లాల్, ఖయ్యాం, భారతమ్మ, లీలావతి పటేల్, నవాజ్ బేగం, మున్నీర్, మధు గౌడ్, శ్రవణ్ గౌడ్, సూర్య యాదవ్, రహీమ్ ఖాన్, చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్ పరిధిలోని స్వామి వివేకానంద నగర్ కాలనీ, నాగలక్ష్మి నగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, శ్రీనికేతన్ హై స్కూల్ (అన్నపూర్ణ కాలనీ), మదర్ మీరా హై స్కూల్ (నరసింహ నగర్ కాలనీ) ప్రాంతాల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ పోలీస్స్టేషన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అల్వాల్, జనవరి 26 (నినాదం):** అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రశాంత్, డిఐ వీరబాబు,అడ్మిన్ ఎస్సై రాఘవేందర్ రెడ్డి, ఎస్సైలు దేవేందర్,మల్లేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం.. ప్రతి ఒక్కరి హృదయంలో జ్వలించే దీపం

### భగత్ సింగ్ గర్జన.... గాంధీజీ శాంతి.... అంతా ఇందులోనే.. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

**జవహర్నగర్, జనవరి 26 (నినాదం):** గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడి హృదయంలో జ్వలించే దీపమని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగాకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఆఫీసు పక్కన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై కాంగ్రెస్ పార్టీ ప్రముఖుల మధ్యన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి వందనం సమర్పించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ జనవరి 26 ప్రతి ఏడు.... ఆరోజున మన గుండె గర్జిస్తుందని రాజ్యాంగం పుట్టిన ఆ శుభవేళ.... కన్నీళ్లతో కలిసిన గర్వం.... ఉప్పొంగుతుందని. సార్వభౌమత్వం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం, ఈ పదాలు కేవలం పదాలే కావని అవి మన భారతమాత ఊపిరులని తెలిపారు. న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఇవి మన రక్తంలో పరుగులెత్తే స్ఫూర్తి కలని అని మన ఆత్మలో ప్రజ్వరిల్లే జ్యోతులని తెలిపారు. స్వతంత్ర భారత చరిత్రలో అమరవీరుల త్యాగాలు వీరత్వంతో రాసిన ఆ రాజ్యాంగం భగత్ సింగ్ నవ్వు... అల్లూరి గర్జన... గాంధీజీ శాంతి... అంతా ఇందులోనే ఇమిడి ఉందని తెలిపారు. మన భారత దేశ త్రివర్ణ పతాకం ఎగర వేయడంలో ఆశక్తి గర్వం మన హృదయాన్ని



తాకుతుందని ఎందుకంటే స్వాతంత్ర దినోత్సవం రోజున మన మువ్వన్నెల జెండా ప్రధాని చేతిలో ఎగిరితే! గణతంత్ర దినోత్సవ జెండా రాష్ట్రపతి చేతిలో రెపరెపలాడుతుందని, ఇది మన భారత జాతి గొప్పతనం అన్నారు. ఇది మన ప్రజల రాజ్యాంగమని ప్రజల హక్కుగా గౌరవంగా ఎగురుతుందని తెలిపారు. ఢిల్లీలోని ఎర్రకోటలో మన సైనికులు చేసే పరేడ్ చూపుల్లో భరతమాత రక్షణ ఆశయం సాంస్కృతిక ఊరేగింపులో భిన్నత్వంలో ఐకమత్యం కనిపిస్తుందని అదే మన భరత జాతి ఐక్యతకు చిహ్నం అన్నారు. ఈ 77వ గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ ఆత్మ జాగృతికి శుభ పరిణామం అన్నారు. ప్రతి భారతీయుని హృదయంలో రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ ఆశయాలు ఆలోచనలు ఎల్లవేళలా భారతదేశ ఔన్నత్యానికై పాటు భారతీయులందరం ఒకటేనని చాటిచెప్పే భావన కలిగి ఉండాలన్నారు. అప్పుడే స్వాతంత్ర దినోత్సవ ఫలాలు భారతదేశంలోని ప్రతి పౌరులకు ముఖ్యంగా గరీబోళ్లకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లేపల్లి సదానంద్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సామాజిక సేవకులు బూడిద వెంకటేష్, మాజీ కార్పొరేటర్ నవీన్, బల్లి శ్రీనివాస్ గుప్తా, గజ్వేల్ శంకర్, మిట్టు, అనంతలక్ష్మి, కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 26 (నినాదం):** అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు అల్వాల్ సర్కిల్ లో ఉన్న సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి ,సబితా అనిల్ కిషోర్ గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ , అనిల్ కిషోర్ గౌడ్,లడ్డు,శ్రీధర్ గౌడ్, సయ్యద్ మోసిన్,డిల్లీ పరమేశ్, పవన్,శరణ్ గిరి, సాజిద్, లక్ష్మణ్ యాదవ్, ప్రభాకర్, అరవింద్ మరియు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టివిఆర్ విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్లోని టివిఆర్ విద్యాసంస్థలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు జరిపించారు. అందులో భాగంగా ఎస్ ఆర్ నాయక్ నగర్ లోని " సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ నకు ముఖ్యఅతిథిగా మహేష్ కుమార్ ట్రాఫిక్ ఎస్ఐ, అపురూప కాలనీలోని " టివిఆర్ మోడల్ హై స్కూల్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళామండలి అడ్వైజర్ ఆర్ దరువు అంజన్న హాజరై జాతీయ జెండాలని ఎగరవేశారు. అనంతరం చిన్నారుల దేశభక్తి నృత్యాలు, 2వ తరగతి విద్యార్థులు చేసిన వివిధ రాష్ట్రాల భారత దేశ సంస్కృతి ఔన్నత్యాన్ని చాటే నృత్యాన్ని చూసి ఒక కళాకారుడిగా మనసు ఉప్పొంగి పోయిందని దరువు అంజన్న ఆనందం వ్యక్తం చేశారు. అడుగంటు తున్న సంప్రదాయాలను పరిచయం చేస్తూ చిన్నారుల గుండెల్లో దేశభక్తిని నింపి నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టిన టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యాన్ని అభినందించారు. మనిషిని మనిషిగా చూడలేని ఈ సమాజానికి కనువిప్పు కలిగే సాంస్కృతిక కళలను సంస్కారంతో కూడిన విద్యను తీర్చిదిద్దడం టి వి ఆర్ లోనే



గమనించాను అని మనోభావాన్ని వ్యక్తం చేశారు. నేటి తరం బాలలు రేపటి పౌరులుగా ఎదిగి సమ సమాజ నిర్మాణానికి భారత దేశానికి దోహదపడే విషయాలను పాటల రూపంలో విద్యార్థులకు వినిపించి కనువిప్పు కలిగించారు. చక్కటి పాటలతో మానవత విలువలను తెలియజేశారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాన్ని తెలిపారని చందమామను అందుకోగలిగిన శక్తి సామర్థ్యాలు మనలో ఉన్న విషయం మనం విస్మరించకూడదు అని దరువు అంజన్న గుర్తు చేశారు. తల్లిదండ్రులను విస్మరించకుండా వారి ఆశీర్వాదంతో పాఠశాలను, గురువులను గౌరవిస్తూ ఉత్తమ విద్యార్థులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివరించారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

## గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 284 చింతల్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లా డుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకొని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం



మనందరికి గర్వకారణం అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గణతంత్ర వేడుకల్లో కాలేజీ డైరెక్టర్ డా. రామేశ్వర్ రావు

**రాజేంద్రనగర్, జనవరి 26 (నినాదం):** భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లో సోమవారం ఘనంగా జరిగాయి, కాలేజీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు భారత త్రివర్ణ పతకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 45 సంవత్సరాల ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భారత అభివృద్ధిలో కీలకపాత్రను పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా, పవర్ ఎండ్ ఎనర్జీ, సివిల్ ట్రాన్స్ పోర్టేషన్, మైనింగ్, మేనేజ్మెంట్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్షన్ ఎన్విరాన్ మెంట్ తదితర రంగాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎస్కి ఫ్యాకల్టీ అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ పవర్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ అండ్ హై వేస్, మినిస్ట్రీ ఆఫ్ వాటర్, మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలు ఎస్కి కు అందిస్తున్న సేవలకు, సహాయానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు. స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఈ విద్యా సంవత్సరం నుండి అడ్వాన్స్ టెక్నాలజీ తో కూడిన బి టెక్ తో పాటుగా మరొక రెండు పీజీ డిప్లొమా కోర్సులను ప్రవేశ పెట్టడంతో పాటుగా, ఎలక్ట్రిక్ వెహికల్స్ బ్యాటరీ ఇంజనీర్స్ కోర్సును కూడ త్వరలో ప్రవేశపెడుతున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు. కేవలం ఇరవై వేల రూపాయల ఫీజుతో ఆరు వందల గంటల శిక్షణను ఇచ్చే విధంగా ఈ కోర్సును రూపొందించామని, ఇందుకు సంబంధించి అనేక బ్యాటరీ



కంపెనీలతో ఇప్పటికే మాట్లాడమని, ఈ కోర్సును పూర్తిచేసిన యువతకు తప్పనిసరిగా ఉద్యోగము కల్పిస్తామన్నారు. ఈ కోర్సు ద్వారా యువతలో ఉపాధి అవకాశాలు బాగా పెరుగుతాయన్నారు. ఈ సమావేశంలో కాలేజ్ చీఫ్ ఫైనాన్స్ ఎస్, లక్ష్మీకాంత రావు, చీఫ్ పర్సనల్ డాక్టర్ పి రాజారావు, ప్రాజెక్ట్ చీఫ్ కోఆర్డినేటర్ శ్రీధర్ బాబు, ఎస్. పి జి.ఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే, అశోక్, పలు డివిజన్ల హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్స్ విద్యాసాగర్, డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ యు. ఎస్. జ్యోతి, డాక్టర్ చంద్రకళ, అనిత అగర్వాల్, కాలేజీ ఫ్యాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అల్వాల్, జనవరి 26 (నినాదం):** అల్వాల్లో రాజీవ్ గాంధీ కూడలిలో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్,తోట లక్ష్మీకాంత్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు,సంజీవ్ కుమార్ ,కృష్ణగౌడ్,భాస్కర్,కిట్టు,సూర్య కిరణ్, శ్రీశైలం యాదవ్, బల్వంత్ రెడ్డి, రఘు,శ్రీనివాస్ గౌడ్, అనిల్,రాజసింహ రెడ్డి,ఉదయ్, విష్ణు, జోసెఫ్,బబిత,జ్యోతి యాదవ్,పద్మ,నిర్మల,లక్ష్మీ, రమాదేవి, శకుంతల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి బ్యూరో, జనవరి 26 (నినాదం) :** సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అనంతరం గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య, హౌసింగ్, అగ్నిమాపక, సివిల్ సప్లయ్, మత్స్య శాఖ, అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్లు, చెవి మిషన్లు, చేనేత రుణమాఫి పథకం కింద 82,51,257/- రూపాయల చెక్కును, జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు



797,21,00,000/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె,చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, శంషాబాద్ డి.సి.పి బి.రాజేశ్ ఐపిఎస్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు



**కాప్రా, జనవరి 26 ( నినాదం):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలో కాలనీల్లో ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రాజి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గంధమల్ల గోపి, రమేష్, సురేందర్, నవీన్ గౌడ్, మొర నర్సింహ రెడ్డి, వెంకట రమణ,నవీన్ చింటు, క్రాంతి కుమార్, సురేష్,వీరాస్వామి, మహేందర్,మంజులవాణి, కళావతి, పార్వతి, అరుణ పాల్గొన్నారు. నాచారం డివిజన్ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మల్కా ప్రకాష్, అనిత పద్మా రెడ్డి, నవీన్ కుమార్, వరలక్ష్మి, యాదగిరి, అంజయ్య, రమాదేవి, రాజేశ్వరమ్మ, అభిషేక్ గౌడ్, రవికాంత్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**అల్వాల్, జనవరి 26 (నినాదం):** అల్వాల్ వెంకటాపురం పీజేఆర్ విగ్రహం కూడలిలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి,బాల కృష్ణా రెడ్డి,కేబుల్ శేఖర్,శ్రీనివాస్ గౌడ్,సాయి కుమార్, కరుణానిధి,శివ కుమార్, బబిత, జ్యోతి, లక్ష్మి,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన పర్శ శ్రీనివాస్ యాదవ్



**కుత్బుల్లాపూర్, జనవరి 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం సర్కిల్ డివిజన్ పరిధిలో గల పలు కాలనీలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్శ శ్రీనివాస్ యాదవ్ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపొందించడంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని అదేవిధంగా అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కొరకు ఎంతగానో కృషి చేశారని, అంబేద్కర్ గొప్ప మహనీయుడని, మానవతావాదులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి. గోపాల్, నవీన్, గణేష్, సుధాకర్, రవీందర్ సింగ్, రాము, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలే ఊపిరిగా పనిచేస్తా..
# కాంగ్రెస్ గెలుపుకోసం శ్రమిస్తా

### తప్పుడు ఆరోపణలను సహించను
### 16 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సురంజన్
### ఉత్సాహంగా ఎన్నికల ఇంటింటి ప్రచారం



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రజలే తన ఊపిరిగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తానని డాక్టర్ సురంజన్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని 16 వ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు . ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉంటున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి హెచ్చరిక చేశారు.జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని , నన్ను నమ్ముకున్న ప్రజలకు నా వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తెల్చి చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటి వరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు.



హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు. 16 వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి దక్కిన అరుదైన గౌరవం

### ఉత్తమ ఉద్యోగిగా సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్
### అభినందించిన మున్సిపల్ కమిషనర్ అయాజ్



**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న పి మహేష్ ఉత్తమ ఉద్యోగిగా సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వార్డులలో ఉన్న చెత్తను తొలగించడంలో చెత్తను రెడ్యూస్ చేయడంలో ఆయన చేస్తున్న పలు కార్యక్రమాలకు అత్యున్నత పురస్కారం దక్కిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలో మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడెందుకు చేస్తున్న ముఖ్య వ్యక్తులలో మహేష్ ఒకరన్నారు. ఈ పురస్కారం మహేష్ కు అందడం హర్షనీయమని ఇలాంటి మరెన్నో పురస్కాలను అందుకోవాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని తిరిగి అందుకున్నారు. మహేష్ కు పురస్కారం అందడం పట్ల మున్సిపల్ కార్యాలయంలోని పలు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ అంకితభావంతో ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రతి పనిని నిజాయితీగా నిస్వార్థంగా చేయడంతో ఆయనకు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం పట్ల మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను పరిపూర్ణంగా పూర్తి చేయడం లో మహేష్ చేస్తున్న కృషి అభినందనీయమని వారు కొనియాడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పురస్కారాలతో పాటు ఉన్నత స్థాయికి చేరుకోవాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో
## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, జనవరి 26(నినాదం)** భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమైనదని, అభివృద్ధికి నాంది అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి యొక్క నిర్విరామ కృషితో, మేధస్సుతో రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. మన భారతదేశ రాజ్యాంగం ద్వారానే అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని గుర్తు చేశారు, ప్రజాస్వామ్య ఆశయాలను ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని తెలుపుతూ కులమత బేధాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించినటువంటి గొప్పనైనదని తెలుపుతూ,



పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని, శాసన, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలను సక్రమంగా నడిపించేదని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలని మరియు దేశ ప్రగతికి చేయూతనివ్వాలని సూచించారు.వేడుకల సందర్భంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై, సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆ పథకాలను ప్రజలకు తెలియపరచడమే కాకుండా విజయవంతంగా అమలైనందుకు సహకారం అందించాలని గుర్తు చేశారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన 15 మంది
## ప్రభుత్వ ఉద్యోగులకు ఘన సన్మానం



**పాలేరు జనవరి 26( నినాదం )** ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు సహకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మండలం లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ...వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన వారిని సోమవారం మండల విద్యాశాఖా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొత్తం 15 మంది వివిధ శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారిని మండల పరిషత్ కార్యాలయం లో సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు..ప్రభుత్వ పాఠశాల బలోపేతంలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో,చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, సోసైటీ మాజీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్‌లో
## ఘనంగా గణతంత్ర వేడుకలు

**కరీంనగర్, జనవరి 26(నినాదం)**



మెడికవర్ ఆసుపత్రిలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఒకప్పుడు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా రాజధానికి వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అన్ని చికిత్సలు కరీంనగర్‌లోనే జరుగుతుండడం ఇక్కడి ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. మెడికల్ హబ్‌గా మారిన కరీంనగర్‌లో మెడికవర్ ఆసుపత్రి తనవంతు సేవలను నిర్విరామంగా అందిస్తుందన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

### నగదు బహుమతి అందించిన ఎన్నారై దంపతులు

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ హైస్కూల్ లో పదవ తరగతి 2024-2025 విద్యాసంవత్సరంలో చదివిన విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించిన జోగు శ్రీనిత్య కి 15000 వేలు ద్వితీయ ర్యాంకు సాధించిన దరిపెల్లి శ్రీశాంత్ కి 7500 రూపాయలు నగదు బహుమతి అందించి న ఎన్నారై దంపతులు చింతల విష్ణుప్రియ కిరణ్ రెడ్డి. ఈ బహుమతిని వారి తండ్రి చింతల శ్యాంసుందర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అట్టి పారితోషికాన్ని విద్యార్థులకు అందించినట్లు శ్యాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చింతల నిర్మల శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి నగదు పారితోషికం ప్రతి సంవత్సరం ఇద్దరు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మండల విద్యాధికారి శోభారాణి ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశ స్వతంత్ర పోరాటంలో
## ముస్లింల పాత్ర కీలకమైనది

### జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్



**కరీంనగర్, జనవరి 26(నినాదం)** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 61వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 32 వ డివిజన్ హుస్సేనీపుర లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లలో జెండా ఎగురవేసి జనగణ ఆలపించిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ అనంతరం. మాట్లాడుతూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 1950 జనవరి 26 రోజున రాజ్యాంగం అమలు పరిచిన రోజూ గా గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది. ఆర్ఎస్ఎస్, బిజెపి తెల్ల దొరల తోత్తులు వాళ్ళ చెప్పులు మోసేవారు దీనికి వ్యతిరేకిస్తారు. దేశం కోసం పోరాడిన వారిలో ఎక్కువ శాతం గాంధీ తో ముస్లీంలు ఉన్నారని, తెల్ల దొరలతొ పోరాడింది ప్రాణాలు కోల్పోయిది ముస్లిమ్స్ అని మొహమ్మద్ తాజోద్దిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ కలిమొద్దీన్, కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, లయీఖ్ ఖాద్రీ,అబ్దుల్ రహ్మాన్, హాజీ భాయ్, ఎండీ చాంద్, ఎండీ సాజిద్, 32 వ డివిజన్ బాధ్యులు సిరాజ్ భాయ్, సలీం, అబ్దుల్ బారీ, బషీర్, నవీద్, ఫిరోజ్, ఆరిఫ్ ఖాన్, షకీర్ అతీఫ్, అహ్మద్ భాయ్, అబ్దుల్ గఫ్ఫర్, మాజిద్ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
### అన్ని రంగాల్లో దేశం అగ్రగామిగా ఉంది..
### నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఐటీ నుండి అగ్రికల్చర్ వరకు దేశం దూసుకు వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ శుభ తరుణంలో మనం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని భారతీయులం అయినందుకు గర్వపడాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ పేదల



పార్టీగా మారిందని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని భవిష్యత్తులో కూడా ఇలాగే ముందుకు వెళ్దామని ఆయన సూచించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రతి పౌరుడు మహాత్ముడు చూపిన బాటలో నడవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలకు నాయకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా
## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరణ చేసిన విద్యాధికారి హేమలత

**జమ్మికుంట, జనవరి 26 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి మంతెన హేమలత ఆధ్వ ర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి వందేమాతరం జనగణమన జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ హే హేమలత మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం మనదని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారాజ్యంలో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నా అమల్లోకి వచ్చిందని ఆమె తెలిపారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు రాజ్యాంగ వేత్తలకు ఈ సందర్భంగా ఆమె జోహార్లు అర్పించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలను రాజ్యాంగ ఆదర్శాల సహకారానికి తోడ్పాటు అందించడం మన అందరి బాధ్యత అని ఆమె అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాల్లో భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని ఈ సందర్భంగా తెలిపారు. అన్ని రంగాల్లో అద్భుతమైన వృద్ధి భారతదేశ చెందిందని భవిష్యత్తులో ఇదే విధంగా ముందుకు కొనసాగాలని ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించాలని ఆమె సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి పౌరుడు దేశం కోసం దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు ఉర్దూ మీడియం స్కూల్ విద్యార్థులు అధ్యాపక బృందం ఎంఈఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానంతో
## నిర్మించబడ్డ భారత రాజ్యాంగం

### జిల్లా ప్రజలకు పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
### చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం

**కరీంనగర్, జనవరి 26(నినాదం)** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు హాజరై కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు గారు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ గారితో పాటు పలువురు నేతలు, పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం గారు మాట్లాడుతూ,77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.1950 జనవరి 26న భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం



గా అవతరించి నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆరోజు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా ఈరోజు స్వాతంత్రం సిద్ధించింది, 1950 జనవరి 26న బాబు రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో నియమించిన రచన కమిటీ ద్వారా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు, భారతదేశ నేడు అన్ని రంగాల్లో ప్రపంచంలోనే ఒక గొప్ప ప్రజాస్వామ్యం గల దేశముగా గణతంత్ర దేశంగా ఫరుడవిల్లుతున్నదంటే నాడు ఆ నాయకులు చేసిన ఆలోచన విధానం, చేపట్టిన కార్యక్రమాల వల్లనే సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆ మహా నేతలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి మధుకర్ రెడ్డి, కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, కర్ర సత్త ప్రసన్నారెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య, ఎండి చాంద్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, జొన్నల రమేష్, హాజీ, అహమ్మద్ అలీ,ఆసిఫ్, ముక్క భాస్కర్, ఊరడి లతా, ములకల ప్రవీణ్, జక్కని ఉమాపతి, విక్టర్, సిరికొండ శివప్రసాద్,నాగుల సతీష్,ఓకంటి రవీందర్ రెడ్డి, సత్తినేని శ్రీకాంత్,మాజీద్ అలీ ఖాన్, సుదర్శన్, శిల్ప, చింతల కిషన్, పొలాస వాసు, సలీమ్ ఉద్దీన్,అహ్మద్ హుస్సేన్, నూనె గోపాల్ రెడ్డి, రాచర్ల పద్మ, కట్ట సింహ రాజ్ చారి, ఎర్ర శ్రీనివాస్, సుధాకర్ నాయక్, రంగనాయక, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్, జనవరి (నినాదం):**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, మాజీ జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, టియుడబ్ల్యుజెఐజెయు జిల్లా కార్యవర్గ సభ్యులు నిమిషకవి రాజేష్, మండల ప్రధానకార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్, సభ్యులు వాసం మధుకర్, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నర్సంపేట జనవరి26 (నినాదం):** నర్సంపేట పట్టణంలోని డివిజన్ ప్రెస్ క్లబ్ లో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సీనియర్ పాత్రికేయులు ఉగ్గిడి శివుడు కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించగా, గత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు కామగోని శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్, దీకొండ తిరుమల్ , బి. మల్లేష్ , గుగులోత్ కిషన్ ,పొన్నగంటి స్వామి, సత్య కుమార్, వడ్లకొండ పవిత్రన్, గట్ల అమర్, పిట్టల కుమారస్వామి, బుర్ర వేణు గౌడ్, మహాదేవుని జగదీష్, వడ్లకొండ రాజ్ కుమార్, ఆకారపు స్వామి, కామిశెట్టి రంజిత్, ముత్తోజు కిరణ్, ఆకారపు మోహన్, మైలగాని సందేశ్, మహమ్మద్ ఇబ్రహీం, పోశాల రాంబాబు, జూలూరి నరేష్, జనగాం ప్రవీణ్, ఈదుల కృష్ణ, , బుద్ధరత్నం, పెండ్యాల రమేష్, ఇమ్రాన్, రానా, సునీల్, నితీష్ పాల్గొన్నారు.

## ఘనంగా సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మహాదేవపూర్ జనవరి 26, (నినాదం):** బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు, మంథని నియోజకవర్గ ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో రోగులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల బిజెపి అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ మాట్లాడుతూ బిజెపి మండల శాఖ తరపున చంద్రుపట్ల సునీల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, నాయకులు ఐలయ్య, వెంకటేష్, రాకేష్, మహేష్, సంతోష్ తో



పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ ఫలాల కల్పననే ప్రభుత్వ లక్ష్యం

**రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను గౌరవించి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 26 (నినాదం) :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరు గౌరవించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి తో కలిసి కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయా లనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం "మహా లక్ష్మి పథకం". ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్టీసి పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు 9 డిశంబర్ 2023 నుండి ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటినుండి ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల 97 లక్షల మంది మహిళలు ప్రయాణించి రూ.126 కోట్ల 34 లక్షల రూపాయల లబ్దిపొందడం జరిగిం దని, మహాలక్ష్మి పథకం క్రింద కేవలం రూ.500 రూపాయలకే వంటగ్యాస్ సర ఫరాచేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంద న్నారు. ఈ పథకం కింద వనపర్తి జిల్లాలో 85,237 మందికి లబ్ది చేకూరుతోందన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యల ద్వారా 10 ఆర్.టీ.సి బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని, వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా రూ.69 వేల చొప్పున మొత్తం రూ.6 లక్షల 94 వేల రూపాయలు ఆదాయం వారికి లభిస్తుందన్నారు. జిల్లాలోని అమరచింత, వనపర్తి మండలాలలో "కుసుమ్ ప్రాజెక్టు" ద్వారా మండలానికి ఒకటి చొప్పున 2 మెగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా మిరాస్ పల్లి గ్రామం కొత్తకోట మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ఒక ఎకరం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణానికి రూ.5కోట్ల నిధులు మంజూరై పనులు వేగంగా కొనసాగుతున్నా యని చెప్పారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఒక నాణ్యమైన చీర అందించే ఉద్దేశంతో వనపర్తి జిల్లాలోని 1 లక్ష 22 వేల 472 మంది మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీతో మెరుగైన వైద్య సేవలు**

పేదలకు మెరుగైన వైద్యసేవ, వైద్య సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఖచ్చితమైన ఆలోచనతో ఉందని, గతంలో ప్రారంభించిన "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని" ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా పెరిగిన వైద్య ఖర్చులు, వైద్య సేవలను మరింత పెంచి పదిలక్షల రూపాయల వరకు ఉచితవైద్యం పొందేలా పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు గొప్ప సహాయం కల్పిస్తుందని, ఈ పథకం వల్ల వనపర్తి జిల్లాలో 22,051 మంది ఉచిత వైద్య చికిత్సలు అందించడం వలన రూ.57 కోట్ల 37 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**రైతులకు రుణ మాఫీ**

రుణమాఫీ గురించి కలెక్టర్ మాట్లాడుతూ రూ.2 లక్షల లోపు ఋణం తీసుకున్న రైతులకు ఏకకాలంలో పంట ఋణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60,545 మంది రైతులకు రూ.480 కోట్ల 91 లక్షలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులకు భీమా కల్పించాలనే ఉద్దేశముతో 18 నుండి 59 సంవత్సరాల వయసు కల్గిన రైతులు మరణిస్తే వారి వారసులకు రైతు భీమా పథకం క్రింద ఐదు లక్షల రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 245మంది రైతులకు రూ.12కోట్ల 25లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు సంవత్సరానికి ఒక ఎకరానికి రూ.12 వేల రూపాయల చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో వానాకాలం 2025 సీజన్ కు గాను 1 లక్ష 75 వేల మంది రైతులకు ఎకరాకి రూ.6 వేల చొప్పున రూ.205 కోట్ల 93 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమచేయడం జరిగిందని చెప్పారు. సన్నరకం వరికి మద్దతు ధరతో పాటు క్వింటాలకు రూ.500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వానాకాలం 2025-26 సీజనులో వనపర్తి జిల్లాలో 30 వేల మంది రైతులకు రూ.76 కోట్ల 18 లక్షలు బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో 395 కొనుగోలు కేంద్రాల ద్వారా 2 లక్షల 86 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 10,847 కొత్త రేషన్ కార్డుల తో పాటు 66,929 మంది అదనపు కుటుంబ సభ్యులను కూడా ఇదివరకే ఉన్న కార్డులలో చేర్చడం జరిగిందన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ళ పథకం**

ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ప్రతి నియోజక వర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు.

జిల్లాలో 6,047 గృహాలను మంజూరు చేయడం జరిగిందని, దీంట్లో 73 % గృహాల నిర్మాణం ప్రారంభించగా ఇల్లు లేని నిరుపేదలు యజమానులుగా మారారని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. దీనికి గాను ఈ పథకం కింద ఇప్పటివరకు జిల్లాలో రూ.81 కోట్ల 71 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**-గృహజ్యోతి పథకం**

గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని, వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకూ 83,882 మందికి జీరో బిల్లులు జారీచేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం రూ.41 కోట్ల 7 లక్షల సబ్సిడీని అందజేయడం జరిగిందన్నారు. చేయూత పథకం ద్వారా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులైన పేద ప్రజలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, వనపర్తి జిల్లాలో 70,909 మందికి నెలకు రూ.17 కోట్ల 61 లక్షల పెన్షన్ ఇవ్వడం జరిగుతున్నదని చెప్పారు. వనపర్తి జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా అన్ని మౌలిక వసతులు సమకూర్చడం వలన జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరగడం జరిగిందని, తద్వారా ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రిలో పట్ల నమ్మకం ఏర్పడుతోందన్నారు. వనపర్తి జిల్లాలో హాస్పిటల్ నిర్మాణం కొరకు రూ.203 కోట్ల 95 లక్షలు, రూ.11 కోట్ల 20 లక్షలతో పెబ్బేర్‌లో 50 పడకల పీహెచ్సీ నిర్మాణంకోసం ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ నా రెడ్డి కవితా సుదర్శన్ రెడ్డి



**దోర్నకల్/మరిపెడ జనవరి 26(నినాదం):** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారి గూడెం గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు అని కూడా అంటారన్నారు.ఈరోజు మన గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామంటే ఆరోజు ఆ మహానుభావులు చేసిన ప్రాణ త్యాగాల వలనే గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు,పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు..

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహాదేవపూర్ జనవరి 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామారావు, మండల పరిషత్ లో ఎంపీడీవో రవీంద్రనాథ్, వ్యవసాయ శాఖలో ఏవో సుప్రజ్యోతి, పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటేశ్వర్లు,పిఏసిఎస్ లో సెక్రటరీ రాజబాపు, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ , పశు వైద్యశాలలో డాక్టర్ రాజబాబు,ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు ముబీన్, మహాదేవపూర్, ఎడపల్లి, కుదురుపల్లి, మద్దులపల్లి, కాళేశ్వరం, బొమ్మపూర్, బెగ్లూర్ , గ్రామపంచాయతీల లో సర్పంచ్ లు హసీనా భాను, నీలారాని, సమ్మిరెడ్డి, సరిత, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, రాజయ్య వివిధ గ్రామపంచాయతీలో సర్పంచులు, కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల అధ్యక్షులు అక్బర్ ఖాన్, లింగంపల్లి శ్రీనివాసరావు, రామ్ శెట్టి మనోజ్, నెహ్రూ యూత్ క్లబ్ లో అధ్యక్షుడు ఆన్కారి ప్రభాకర్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పలు కార్యాలయాల వద్ద అధికారులు యూనియన్ న వద్ద అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పలువురు నాయకులు సర్పంచులు బహుమతులను అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

**మహాదేవపూర్ జనవరి 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు 1998-99 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టం బహుకరించారు. 34,500 రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టం మహాదేవపూర్ హసీనాబాను అక్బర్ ఖాన్ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలలకు తోడ్పాటు అందిస్తున్న పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జనగామ రజిత, తలకల జగదీష్, వెలగందుల నాగభూషణం, ఆన్కారి కళాధర్, దాగం సంతోష్, ఉస్మాన్, గడ్డం శ్రీనివాస్, ఊదరి గట్టయ్య, మేరుగు శ్రీనివాస్, పిడుగు కొమరయ్య, ఉపాధ్యాయులు మడక మధు, సరిత, సుధారాణి, సరితా దేవి, ఓలి పాష, శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, రజిత, సాహెదా బేగం, ప్రసూన, పూర్ణిమ, దీపిక, అంజనేయులు, అజ్మత్ పాష పాల్గొన్నారు.

## నంది అవార్డు అందుకున్న రేపాకుల నరేష్

**కోదాడ,జనవరి 26(నినాదం):** మెగా బ్లడ్ డొనేషన్ ట్రస్ట్, హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ద్వారా సేవలను అందిస్తున్న కోదాడ పట్టణానికి చెందిన రేపాకుల నరేష్ కు రుద్ర హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అందించారు. హైదరాబాదులో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో యాక్టర్ షమీర్, డిప్యూటీ కమిషనర్ తేజావత్ రాందాస్ చేతుల మీదుగా నరేష్ కు ఈ అవార్డు బహూకరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఫౌండేషన్ ఎండి రుద్ర శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఎస్వీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అమరుల త్యాగ ఫలితం నేటి గణతంత్రం**

**విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని పొందాలి**

**కళాశాల ప్రాంగణంలో జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపల్ వి .వెంకటేశులు**

**ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలి: ఊర రామ్మూర్తి యాదవ్**

**ప్రతిరోజు గణతంత్ర స్ఫూర్తి కొనసాగించాలి: కర్నాటి కిషన్**





**సూర్యాపేట ప్రతినిధి జనవరి 26 నినాదం (న్యూస్):** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశా లలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశ స్వాతం త్రం కోసం ఎంతోమంది అమరులు త్యాగం చేశారని వారి త్యాగ ఫలితమే నేటి గణతంత్ర దినోత్సవమని తెలిపారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని పొందాలని సూచించారు. నేడు మనమంతా స్వయం పాలన తో స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే సమర యోధులే కారణమని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించిందని సరైన నాయకుడిని ఎన్నుకోవడా నికి ఓటు ఎంతగానో ఉపయోగపడు తుం దని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని అన్నారు. అదేవిధంగా గిరి దుర్గం అభివృద్ధి చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెడు తున్న పథకాలు ప్రతి పేదవాడికి అందిన ప్పుడే నిజమైన గణతంత్ర దినోత్స వమని తెలిపారు . చైనా లాంటి ఇతర దేశాలలో హెల్త్ ఇన్సూరెన్స్ పద్ధతిని దేశంలో సైతం ప్రవేశపెట్టాలని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్ మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజు అనుసరిం చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ఆధ్వర్యంలో నిర్వ హించిన ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ నీ సూక్ష్మ కళ అద్భుతం

**- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**కోదాడ,జనవరి 26(నినాదం):** సూక్ష్మ కళాకారుడు నరేష్ చారిని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. సుద్ధ ముక్కలపై చెక్కిన జాతీయ నాయకులు, స్వతంత్ర సమరయోధుల ప్రతిమను ఎమ్మెల్యేకు నరేష్ బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేష్ నీ సూక్ష్మ కలలు చాలా అద్భుతం... నీ కలతో కోదాడకు గుర్తింపు తెస్తున్నావ్ అంటూ అభినందించారు.

## వెంకట్రాంపురంలో జండా ఆవిష్కరణ



**కోదాడ,జనవరి 26(నినాదం):** వెంకట్రాంపురం గ్రామపంచాయతీ ఆవరణలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జయరాజ్ పాల్గొన్నారు. రాజ్యాంగబద్ధమైన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు మహిళలు యువత పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవోగా రవీంద్రనాథ్

**మహాదేవపూర్ జనవరి 26, (నినాదం):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ఎంపీడీవో రవీంద్రనాథ్ ఉత్తమ ఎంపీడీవో గా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అవార్డు నందుకున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉత్తమ అధికారులకు అందించిన అవార్డు ల్లో మహాదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకోవటం పట్ల కార్యాలయ సిబ్బందితోపాటు మండల నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు



**మహాదేవపూర్ జనవరి 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి లో పత్తి సారక్క మృతిచెందగా ఆమె కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడు అంబాల చంద్రమౌళి సోమవారం పరామర్శించాడు. ఆమె ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించాడు. అన్ని విధాల అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, గాజుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, సీనియర్ నాయకులు మండల మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు తిరుపతి, తూడి చర్ల దుర్గయ్య, వేము నూరి జక్కయ్య, కొలుగోరి శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు సన్మానం



**నల్గొండ ప్రతినిధి జనవరి 26 (నినాదం):** తెలంగాణ శాసనమండలి సభ్యు లు, ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ ను మాడ్గులపల్లి మండల కేంద్రా నికి చెందిన మాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోడూరు వెంకటయ్యలు మర్యాద పూర్వకం గా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్సీ, తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ కు శాలువా కప్పి సన్మానించారు.

## బీజేపీ పాలనలో భారత రాజ్యాంగానికి పెనుముప్పు

**నల్లగొండ ప్రతినిధి జనవరి 26 (నినాదం):** మోడీ పాలనలో రాజ్యాంగానికి పెను ముప్పు ఏర్పడుతుందని నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ అన్నారు. ఆదివారం భారత 77వ గణతంత్ర వేడుకల సందర్భం గా నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ టిటిడి కళ్యాణ మండపం వద్ద జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు తమను తాము పాలించుకొని ప్రజాస్వామ్య వ్యవ స్థని బలోపేతం చేయడానికి డా.అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించారని ఆయన కొనియాడా రు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశంలోని పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆదివాసులకు దళిత మైనారిటీల అభివృద్ధికి చ ట్టాలు చేసి వారిని బలోపేతానికి కృషి చేశారని ఆయన కొనియాడారు. నేడు కేంద్రంలోని బీజేపీ మోడీ స ర్కార్ పేదల సొమ్మును అంబానీ అథానిలకు దోచి పెడుతుందని



అ న్నారు .నెహ్రూ ఇందిరా మన్మోహన్ సింగ్ ప్రధానుల కాలంలో చేసిన అ నేక పథకాల రద్దు వెనుక బీజేపీ కు ట్ర దాగి ఉందని అన్నారు. 25 కోట్ల మంది కి ఉపయోగపడే ఎన్ఆర్ ఈజీఎస్. పథకానికి బీజేపీ తోట్లు పొడి చిందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల పై న రాజ్యాంగ పరమైన హక్కులను హరించి భారత రాజ్యాంగానికి పెనుముప్పు వాటిల్లే విధానాలను అవలంబిస్తుందని ఆయన అందో ళన వ్యక్తం చేశారు. 2029 లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం తథ్యం అని 2029లో రాష్ట్రంలో మరో మారు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ జిల పల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలంలో జెండా ఆవిష్కరణ



**నూతనకల్,జనవరి 26 (నినాదం):** ఓ రైతు తన పొలంలోని గణతంత్ర దినోత్సవం(77) ప్రత్యక్షమయ్యేలా వినూత్నంగా ఏర్పాటు చేశాడు. పచ్చగా కళకళలాడుతున్న పొలం మధ్యలో భారతదేశపు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాడు.అటు పంట..ఇటు జండా.రెండిటిని ప్రాణంగా చూసుకో పోయాడు. మండల కేంద్రానికి చెందిన రైతు రాజ బహుదూర్ రెడ్డి జెండాకు వందనం చేసి పొలం పనులు చేస్తూ జై కిసాన్ అనిపించాడు.రైతు మాట్లాడుతూ జై జవాన్.. జై కిసాన్ నినాదాలు భారత్ ను కాపాడుతాయని నినాదాలే కాదు పంట పండించే రైతు..దేశాన్ని కాపాడే జవాన్ ఇద్దరు దేశానికి ఒకరు వెన్నుముక అయితే మరొకరు గుండె అన్నారు.తను ప్రతి ఏడు జాతీయ జెండాలు ఆవిష్కరిస్తానని తెలిపాడు.

## పేదల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు ప్రవేశపెట్టాయి

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి 26(నినాదం):** ఎందరో త్యాగధనుల పోరాటం ఫలితంగా సాధించుకున్న భారత దేశం 1950, జనవరి 26 నుండి గణతంత్ర రాజ్యాంగ ఏర్పాటయ్యిందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అయన నల్గొండ జిల్లా పరిషత్ , జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియాను 1950 నుండి రిపబ్లిక్ గా చేయడం జరిగిందని ,ఆ రోజు నుండి రాజ్యాంగాన్ని అమలు చేసుకోవడం జరుగుతున్నదని, దాని గుర్తుగానే గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు .భారత దేశ స్వాతంత్రం ఎందరో త్యాగదనుల ఫలితం అని ఈ సందర్భంగా వారందరికీ ఆయన నివాళులర్పించారు. గణతంత్ర దేశంగా రూపు తీద్దుకున్న భారత దేశంలో పేద ప్రజల సంక్షేమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, ప్రత్యేకించి రాష్ట్ర



ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద ప్రజలందరికీ అందించేలా ఉద్యోగులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్రానికి ఫలితం ఉంటుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, డిసిసి బ్యాంక్ సీఈవో, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## సైనికుల సేవలు మరువలేనివి



**నూతనకల్,జనవరి 26 (నినాదం):** దేశ రక్షణ కోసం సైనికులు చేసె త్యాగాలు మరువలేనివని ఇండిపెండెన్స్ డే సందర్భంగా మండల పరిధిలో సో మవారం సోమ్లతండా గ్రామం రేగిడి తండా ఆవాసానికి చెందిన రమావత్ లోకేష్ ఆర్మీలో సేవలు అందిస్తున్నాడు.జెండాను ఆవిష్కరించిన అనంతరం సోమ్లతండా సర్పంచ్ గుగులోతు దీప శంకర్ నాయక్ సన్మానించారు.వారు మాట్లాడుతూ దేశ ప్రజలను రేయింబవళ్ళు కంటికి రెప్పలా కాపాడుతున్న సైని కులకు సలాం అంటూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉండాలని సైనికులకు గౌరవిం చడం అంటే దేశాన్ని గౌరవించడమేనని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి,వార్డ్ నెంబర్ తేజ, నాగు,బిచాని,మల్సూర్, మోహ న్, తార,శారద, గ్రామ నాయకులు, యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల మన్ననలు పొందుతున్న నినాదం

**పట్నం నుంచి పల్లెటూరు వరకు..!**

**నినాదం దిన పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ..**

**పాలేరు జనవరి 26( నినాదం)**

నినాదం దిన పత్రిక సంచలన వార్త కథనాలను నిర్భయంగా ప్రచురిస్తూ,ప్రజల మన్ననలను పొందుతుందని జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవం రోజున నేలకొండపల్లి మండలం రాజురాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు,గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నినాదం దిన పత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల మన్నలను పొందుతూ ప్రజల చైతన్యవంతం చేస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నినాదం దినపత్రిక పని చేస్తుందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను,సమగ్ర సమాచారాన్ని రాజీ లేకుండా అందరికంటే ముందుగా ప్రజలకు అందించడంలో నినాదం దినపత్రిక సఫలీకృతమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు వైస్ సర్పంచ్ కట్టు వీరస్వామి వార్డ్ మెంబర్స్ బోళ్ల రామారావు పాముల అంజలి బండ్ల వెంకటరత్నం సట్టు నాగలక్ష్మి.తదితరులు పాల్గొన్నారు.

# నినాదం వార్తకు స్పందించిన భద్రాచలం దేవస్థానం

**భక్త రామదాసుకి దక్కని గౌరవం వార్తకు స్పందించిన దేవస్థానం..**

**నినాదం పత్రికకు దక్కిన గౌరవం..!**



భక్తి విప్లవకారుడు రామదాసు!

**పాలేరు జనవరి 26( నినాదం)**

నేలకొండపల్లి లో తొలి భక్త రామదాసు విగ్రహంను రెండు సంవత్సరాల క్రితం కొత్త తెలంగాణా చారిత్రక బృందం పరిశోధనతో వెలుగులోకి వచ్చింది. అపుడు స్థానిక ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా కొత్త తెలంగాణా చారిత్రక బృందం సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామదాసు వంశస్థులు కంచర్ల శ్రీనివాస్ కుటుంబం కు అందజేశారు, ఆ విగ్రహంను నేలకొండపల్లిలోని భక్త రామదాసు మందిరములోకి తరలించారు,ఆ విగ్రహంకు సరైన గౌరవం ఇవ్వటం లేదు అనే వార్త నినాదం పత్రికలో, ప్రచురణ అవ్వటంతో స్పందించిన అధికారులు భద్రాచలం దేవస్థానంకు భక్త రామదాసు విగ్రహం తరలించారు. దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా భక్త రామదాసు విగ్రహం సరైన ప్రాధాన్యత ఇస్తాము అన్నట్టు సమాచారం. పలువురు నినాదం పేపర్ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు.



# మురికి అంశ.. ఉత్తమ ప్రశంస




**మున్సిపాలిటీలో మల్టీ సమస్యల చిత్రం**

**పారిశుద్ధ్యంకు ఉత్తమ గుర్తింపు పత్రం..!**

**విస్మయంలో జగిత్యాల ప్రజలు**

**వాడకట్టుకో చెత్త కుప్ప... గల్లీకో లీకేజీ... పందులు గజ్జి కుక్కల స్వైర విహారం.. కంపు కొడుతున్న మురికి కాలువలు..**
**పట్టణ శివారు వార్డుల పరిస్థితి అధ్వానం..!**
**ప్రశంసా పత్రమా...! బాధపడకు..!**
**ఇదే అధికారుల తీరు... నువ్వే మారు..!**

- జగిత్యాల ప్రతినిధి (నినాదం)





# మట్టి గుట్టది ...
# బిల్లు బినామీలది..

***ఉప్పుడుగత్తెకు ముత్తెదువ తనం ఇస్తే.. ఊరంతా నాదే అన్నదట.. రాజకీయ అండదండలతో జిల్లా మైనింగ్ శాఖను సైలెంట్ మోడ్ లో పెట్టి జిల్లా పరిసరాల గుట్టలను కొల్లగొడుతున్నారు. చదును చేసి ప్రభుత్వ భూములు గా బినామీలకు పంచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కలిసి పని చేస్తానని ప్రభుత్వం ప్రక్కన చేరిన ఓ ప్రజా ప్రతినిధి అవకాశం దొరికిందని ప్రభుత్వాధికారులను కట్టడి చేస్తున్నారు***

*- జగిత్యాల ప్రతినిధి*
*జనవరి 26 నినాదం*

## మైనింగ్ రెవెన్యూ శాఖల ను తొక్కి పట్టి.. వనరులను కొల్లగొట్టి..!

జగిత్యాల జిల్లా కేంద్రంలో వందల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటన్నింటికీ దాదాపు ఒకరిద్దరు కాంట్రాక్టర్ల పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. మట్టి అవసరం ఉన్న ప్రతి పనికి జిల్లా శివారు గ్రామాల గుట్టలను ధ్వంసం చేస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా గుట్టలను కొల్లగొట్టి కోట్ల కాంట్రాక్టు పనులను చక్కబెట్టుకుంటున్నారు. గూగుల్ మ్యాప్ ద్వారా 2014 లో 437 సర్వే నంబర్ లో గుట్టలను నేడు గుట్టల పరిస్థితి పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తుంది. నర్సింగాపూర్ గ్రామ శివారులోని గుట్టలు రెవెన్యూ శాఖ పరిధిలో ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల కోసం క్యూబిక్ మీటర్ చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చెల్లించి నిర్దేశించిన హద్దుల ప్రకారం మట్టిని మొరాన్ని తీసుకోవాలి. కానీ కాంట్రాక్టర్ నామినల్ గా కొంత ఫీజు చెల్లించి ఇష్టారాజ్యంగా గుట్టలు కాజేస్తున్నట్లు స్థానికులు



ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు కూడా ఇస్తారా మొరము మట్టి అమ్ముకుంటున్నారు. రెవెన్యూ శాఖ గాని మైనింగ్ శాఖ గాని ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని నర్సింగాపూర్ గ్రామస్తులు చెప్తున్నారు. ఈ మధ్యనే కొత్తగా ఎన్నికైన నర్సింగాపూర్ గ్రామపంచాయతీ సభ్యులు గుట్టను అక్రమంగా తవ్వుతున్నారని రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు కనీసం గుట్టల దోపిడీ ఎందుకు జరుగుతుందని అంశాన్ని రెవెన్యూ శాఖ మైనింగ్ శాఖ పట్టించుకోలేదు. కనీసం గుట్టలను సందర్శించాల్సిన కనీస బాధ్యతను కూడా విస్మరిస్తున్నారని విమర్శలు న్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న కాంట్రాక్ట్ పనులకు రూపాయి ఖర్చు లేకుండా నర్సింగాపూర్ గుట్టలను కొల్లగొట్టి పనులు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గత రెండు నెలల క్రితం గుట్టలు చదును చేసే ప్రాంతాన్ని ప్రభుత్వ భూమిగా పరిగణిస్తూ లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వందలాది మంది కుటుంబాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేశారు. వీటిని నిరోధించడం కోసం ఈ సమస్య అరెస్ట్ వరకు దారితీసింది. స్థానిక ప్రజా ప్రతినిధి అధికారుల విధులను కట్టడి చేస్తూ తన బినామీ కాంట్రాక్టర్లకు ఉత్త పుణ్యానికి మట్టి మొరం దోసి పెడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నర్సింగాపూర్ గుట్టల విధ్వంసాన్ని అధికారులు కట్టడి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పని ఏదైనా పర్యావరణాన్ని దెబ్బతీస్తూ సాధ్యసంపదను కొల్లగొడితే అది అభివృద్ధి కాదని విధ్వంసం అవుతుందని పర్యావరణ ప్రేమికులు చెప్తున్నారు.

NINADAM CINEMA

# నీల్-ఎన్టీఆర్ డ్రాగన్ తుదిదశకు షూటింగ్

**జూన్ 25న విడుదల చేసేలా ప్లాన్**

యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్టగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షుటింగ్ దశలో దూసుకుపోతోంది.తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షుటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్టతో నైట్ షుటింగ్ నిర్వహించారని టాక. తదుపరి షెడ్యూల్ షుటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక వినిపిస్తోంది.ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవి బస్రూర్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్, కీలక పాత్రలో



అనిల్ కపూర్ కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాన్-ఇండియన్ ప్రాజెక్టగా రూపొందుతోంది. జూన్ 25 సినిమాని విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు.



## సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా: రష్మిక

సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెపలేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు.ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం.



## ఖైదీ-2పై అనుమానలొద్దన్న లోకేశ్

ఎవరూ ఊహించని విధంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ తో కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో, కార్తితో చేయాల్సిన 'ఖైదీ 2'ను లోకేశ్ ఆపేశారంటూ ఇటీవల రూమర్స్ వచ్చాయి. వాటిపై దర్శకుడు స్పందించారు. చెన్నైలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ సినిమా తర్వాత 'ఖైదీ 2'నే తెరకెక్కిస్తానని వెల్లడించారు. ఖైదీ-2 ఉంటుందని, అనుమానాలు వద్దన్నారు.

## ఇరుముడితో రవితేజ కొత్త మూవీ



మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్టపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## మరోసారి పోలీసు అధికారిణిగా రాణిముఖర్జీ



మహిళల అక్రమ రవాణా.. కిడ్నాప్ లాంటి అంశాలతో రూపొంది మంచి హిట్ బొమ్మ అనిపించుకున్నాయి 'మర్దానీ' చిత్రాలు. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్‌ఫిల్మ్స్ నిర్మించిన ఈ సినిమాలు ఇప్పటికే రెండు భాగాలుగా విడుదలై ప్రేక్షకుల్ని మెప్పించాయి. తాజాగా ఈ ఫ్రాంచైజీలో 'మర్దానీ 3' రాబోతోంది. రాణీ ముఖర్జీ మరోసారి పోలీసు అధికారిణి శివానీ రారు పాత్రలో కనిపించనున్నారు. జనవరి 30న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## తరుణ్ భాస్కర్ ఓం శాంతి శాంతి శాంతిః



తనపై పెత్తనం చెలాయించే భర్తకి ఓ భార్య ఎలా బుద్ధి చెప్పింది.. అతడి అహంకారాన్ని ఎలా అణిచింది అనే నేపథ్యంలో సాగే కథ 'ఓం శాంతి శాంతి శాంతిః'. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన ఈ సినిమాని ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 30న థియేటర్లలోకి రానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787